1

నవతెలంగాణ

మెదక్

శనివారం | 06 జులై 2024 | www.navatelangana.com

జిల్లా పరిషత్ పగ్గాలు కలెక్టర్లకు

ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



జిల్లా పరిషత్ పాలక వర్గం పదవి కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. జిల్లా పరిషత్ పరిపాలనా వ్యవహారాల్ని చూసేందుకు జిల్లా కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు జిల్లా పరిషత్ చైర్మన్లు, చైర్‌పర్సన్, వైస్ చైర్సన్స్, కో-ఆప్షన్, జెడ్పీటీసీలతో పాలక వర్గం నడిచింది. ఈ నెల 4తో పదవి కాలం ముగిసిన విషయం విధితమే. దీంతో పరిపాలన సౌలభ్యం కోసం మండలాలకు ప్రత్యేక అధికారుల్ని నియమించిన ప్రభుత్వం శుక్రవారం జిల్లా పరిషత్‌లకు కూడా కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమించింది. దీంతో సంగారెడ్డి జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారి క్రాంతి వల్లూరు, మెదక్ జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా రాహుల్ రాజ్, సిద్దిపేట జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా మను చౌదరి వ్యవహారించనున్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయునికి షోకాజ్ నోటీస్

నవతెలంగాణ-కొల్చారం



విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరుగొండ వెంకటరమణకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీచేసినట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. గత నాలుగు రోజుల క్రితం పాఠశాల ఆవరణలోని తాగునీటి ట్యాంకులో ఎలుక అవశేషాలు లభించిన విషయమై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సిబ్బందిపై ఉందన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పటాన్‌చెరు ఐటిఐలో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-రామచంద్రాపురం : రామచంద్రాపురం పట్టణంలో గల ప్రభుత్వ పటాన్‌చెరు ఐటిఐలో 2024-25/26 విద్యా సంవత్సరానికి గాను రెండో విడత అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ చేసినట్టు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు తెలిపారు. అడ్మిషన్ దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా జులై 4 నుంచి జులై 15 వరకు అప్లై చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఆసక్తి గలవారు వారి పదో తరగతి, కుల ధ్రువీకరణ, స్థానికత, ఆధార్ కార్డు ఒరిజినల్ సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్‌లైన్ ద్వారా అప్లోడ్ చేసుకోవాలన్నారు. http://iti. telangana.gov.in అనే వెబ్‌సైట్‌లో మొబైల్ నెంబర్‌తో రిజిస్టర్ చేసుకొని అడ్మిషన్‌కు సంబంధించిన సమాచారాలు ఎస్ఎంఎస్ ద్వారా పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పటాన్చెరు ఐటిఐ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఉపాధ్యాయుడు మృతి

విధులకు వెళుతుండగా ఘటన

నవతెలంగాణ-చేర్యాల



ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన చేర్యాల పట్టశివారులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా కేంద్రానికి చెందిన కె. చంద్రశేఖర్ (59) దూల్మిట్ట మండలం కూటిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం పాఠశాలకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో చేర్యాల పట్టణ శివారులో వెనుక నుంచి ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలు కాగా బాధితున్ని హుటాహుటిన హైద్రాబాదు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

తల్లి తండ్రి మందలిస్తే యువకుడు ఆత్మహత్య

నవ తెలంగాణ- రాయపోల్



ఎలాంటి పని చేయకుండా ఖాళీగా ఎన్ని రోజులు తిరుగుతావని ఏదైనా పని చేసుకోవాలని తల్లిదండ్రులు మందలిస్తే కలత చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన మంద ఏసుమని- నర్సింలు దంపతులకు రాజు, ప్రవీణ్ ఇద్దరి కుమారులు ఉండగా, వీరిది వ్యవసాయ ఆధారిత కుటుంబం. వీరి పెద్ద కుమారుడైన మంద రాజు (24) ఏ పని చేయకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. అది చూసిన తల్లిదండ్రులు గురువారం ఇలా ఎన్ని రోజులు ఖాళీగా తిరుగుతావని ఏదైనా పనిచేయాలంటూ గురువారం మందలించడంతో రాజు మనస్థాపం చెంది కోపంతో ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. గమనించిన తల్లిదండ్రులు రాజు ఆచూకీ కోసం ఎంతో వెతికిన దొరకలేదు. మొబైల్ కి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. శుక్రవారం రాజు తండ్రి నర్సింలు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లేసరికి అక్కడ చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఖాళీగా తిరిగే బదులు ఏదైనా పని చేసుకోవాలని మా కుమారుడు రాజుని మందలించినందుకే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్ఐ భువనేశ్వర్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న డీజిల్ పట్టివేత

నవతెలంగాణ-మునిపల్లి : కర్ణాటక నుంచి తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న డీలర్‌ను మునిపల్లి పోలీసులు పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి ఏఎస్ఐ బిక్షపతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి కర్ణాటక నుంచి అక్రమంగా డీజిల్ తీసుకవచ్చి మునిపల్లి మండలంలోని మైనింగ్?లో ఇటాచి, లారీలకు విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో ముంబాయి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేయగా అక్రమంగా బొలేరో వాహనంలో తరలిస్తున్నట్లు గుర్తించి 560 లీటర్ల డీజిల్‌ను సీజ్ చేసి పట్టుకున్నారు. సివిల్ సప్లై డిప్యూటీ ఎమ్మార్వో స్వరూప ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బిక్షపతి తెలిపారు.

సహారా ఆరోగ్య అభివృద్ధి సంస్థను సందర్శించిన జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణం లోని హాస్టల్ గడ్డ వద్దగల సహారా ఆరోగ్య అభివృద్ధి సంస్థకు సంబంధించిన ప్రైమరీ రీ హ్యాబిటేషన్ సెంటర్‌ను శుక్రవారం జిల్ల సంక్షేమ అధికారి లలిత కుమారి సందర్శించారు. ప్రైమరీ రియాబిటేషన్ సెంటర్‌కు చికిత్స కోసం వస్తున్న పిల్లలను విచారించి వారి తల్లితండ్రులతో మాట్లాడారు. తల్లి తండ్రులు వారికి అందుతున్న సేవల గురించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి తల్లి తండ్రులకు వారి పిల్లలలో ఏదన్న ఎదుగుదల లోపం ఉన్నట్టు అయితే ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ థెరపీ, ఒక్యుపెషనల్ థెరపీ, అవసరం అయితే ప్రైమరీ రీహబిలిటేషన్ సెంటర్ లో ఉచితంగా సేవలు పొందాలని తెలిపారు. ఉచిత సేవలందిస్తున్న సహారా డైరెక్టర్ శంకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సహారా సిబ్బంది పాల్గొన్నారు.

యూరియా బ్లాక్... బస్తా రూ.300



- అగ్రో రైతు సంఘాలకు మార్క్‌ఫెడ్ సరఫరా బందు
- అధిక ధరకు కొనుగోలు చేస్తున్న అగ్రో సంఘాలు
- పీఏసీఎస్ సొసైటీల్లోనూ రూ.270పైనే ధర
- యూరియా బస్తా ఎంఆర్‌పీ ధర రూ.262 మాత్రమే
- ఉమ్మడి మెదక్ జిల్లాలో యూరియా ఇబ్బందులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పైర్లు పచ్చబడి ఏపుగా పెరిగేందుకు యూరియా వాడాలి. ఖరీఫ్ సీజన్‌లో వివిద రకాల పంటలకు యూరియా చల్లే సమయమిది. రాష్ట్రంలో ఆగ్రో రైతు సేవా సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేయడంలేదు. వ్యాపారులు డీలర్లను కొనుగోలు చేస్తున్నారు. పీఏసీఎస్ సొసైటీలకు మార్క్‌ఫెడ్ సరఫరా చేస్తుంది. యూరియాకు డిమాండ్ పెరగడంతో సరుకును బ్లాక చేసి అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. బస్తా ఎంఆర్‌పీ ధర కంటే రూ.రూ.34 అధికంగా వసూలు చేస్తున్నారు. పీఏసీఎస్ సొసైటీల్లోనూ అధిక ధర వసూలు చేస్తున్నారు. సరుకు నిల్వ లేదని, లోడ్ రావాల్సి ఉందంటూ వ్యాపారులు రైతుల అవసరాన్ని వాడుకుంటూ అధిక ధర వసూలు చేస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో వివిద రకాల పంటల సాగు పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే పత్తి పంట వంద శాతం సాగైంది. ఇటీవల వర్షాలు కురుస్తుండడంతో పత్తి పైర్లు పెరుగుతున్నాయి. వరి నార్లు నాట్లకు వచ్చాయి. చెరకు, మొక్కజొన్న, కూరగాయలు, తోటల సాగులో యూరియా వినియోగం అధికంగా ఉంటుంది. ఒక పంట చేతికొచ్చే వరకు రెండు మూడు సార్లు యూరియా ఎరువును వాడుతారు. పంట సాగు పద్దతుల్లో యూరియాను నిర్ణీత సమయంలోనే వాడాల్సి ఉంటది. ఆ సమయంలో కొరత ఏర్పడడంతో రైతులు యూరియా కోసం అనేక తిప్పలు పడాల్సి వస్తుంది. ప్రస్తుతం యూరియా వాడే సమయం కావడంతో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కొరత నెలకొంది. ముఖ్యంగా ఆగ్రో రైతు సేవా సంఘాలకు మార్క్‌ఫెడ్ సంస్థ నుంచి యూరియా సరఫరా కావడంలేదు. కేవలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మాత్రమే యూరియాను సరఫరా చేస్తుంది. వ్యాపారులు సదరు కంపెనీల డీలర్ల ద్వారా సరుకు తెప్పించుకుంటున్నారు. ఆగ్రో రైతు సంఘాలు బయట బ్లాక్‌లో అధిక ధరకు సరుకు కొనుగోలు చేసి రైతులకు విక్రయిస్తున్నాయి. పీఏసీఎస్ సొసైటీలు, ఆగ్రో రైతు సంఘాలు, వ్యాపారులు అందరూ రైతు నెత్తి కొడుతున్న పరిస్థితే ఉంది.

ఖరీఫ్ సీజన్ పంటల సాగు...

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఖరీఫ్ సీజన్ పంటల సాగు పనులు జోరుగా సాగుతున్నాయి. మెదక్ జిల్లాలో 3.27 లక్షల ఎకరాల్లో వరి 50 వేల ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము, సోయాబీన్, చెరకు, జొన్న వంటి పంటలు రెండు లక్షల ఎకరాల్లో సాగవనున్నాయి. ఇప్పటికే 48 వేల ఎకరాల్లో పత్తి సాగైంది. వరి నాట్ల పనులు షురూ అయ్యాయి. సంగారెడ్డి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో వరి, 3.50 లక్షల ఎకరాల్లో పత్తి, 2500 ఎకరాల్లో చెరకు 45 వేల ఎకరాల్లో కంది, 77 వేల ఎకరాల్లో సోయాబీన్, ఇతర పంటలు సాగవనున్నాయి. సిద్దిపేట జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వరి సాగు కోసం నాట్లు పోశారు. 2 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. మొక్కజొన్న, పెసర, మినుము, చెరకు, కంది ఇతర పంటలు సైతం సాగయ్యాయి. మూడు జిల్లాల్లో కలిపి 6 లక్షల ఎకరాల్లో పత్తి, 7.77 లక్షల ఎకరాల్లో వరి సాగవనుంది. అన్ని రకాల పంటలు కలిపి ఉమ్మడి జిలా వ్యాప్తంగా 15 లక్షల ఎ కరాల వరకు సాగవుతాయి. ఎకరాలకు సగటున రెండు బస్తాల యూరియాను వినియోగిస్తున్నారు. అంటే 30 లక్షల బస్తాల యూరియా అవసరముంటదని రైతులు పేర్కొంటున్నారు.

1100 ఆగ్రో రైతు సేవాల సంఘాలకు నో యూరియా

రాష్ట్రంలో 1100 ఆగ్రో రైతు సేవా సంఘాలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 50 ఆగ్రో రైతు సంఘాలున్నాయి. వీటికి గతంలో మార్క్‌ఫెడ్ సంస్థ నుంచి యూరియా అలాట్‌మెంట్ జరిగేది. ఆగ్రో రైతు సంఘాలకు యూరియాను దిగుమతి చేసేది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆగ్రో రైతు సేవా సంఘాలకు మార్క్‌ఫెడ్ నుంచి యూరియా దిగుమతి ఇస్తలేరు. కేవలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మాత్రమే మార్క్‌ఫెడ్ నుంచి యూరియా సరఫరా అవుతుంది. ఆగ్రో రైతు సంఘాలకు మార్క్‌ఫెడ్ నుంచి యూరియా ఇవ్వకపోవడంతో ఆ సంస్థల నిర్వాహకులు మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. అట్టి సరుకును రైతులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. బ్లాక్ మార్కెట్‌లో రూ.270 ధర పెట్టి కొంటున్న ఆగ్రో రైతు సంఘాలు అదే బస్తాను రూ.300లకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ అదే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆగ్రో రైతు సంఘాలకు యూరియాను సరఫరా చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఆగ్రో రైతు సంఘం నిర్వాహకుడు తెలిపారు. సరుకు దిగుమతి ఛార్జీలు, లాభాలు



చూసుకుని బస్తాను రూ.300లకు అమ్మాల్సి వస్తుందంటున్నారు.

పీఏసీఎస్ సొసైటీల్లో రూ.270పైనే

మార్క్‌ఫెడ్ సంస్థ పీఏసీఎస్ సొసైటీలకు యూరియాను సరఫరా చేస్తుంది. సొసైటీలు రైతులకు బస్తాకు రూ.270కి విక్రయిస్తున్నాయి. యూరియా ఎంఆర్‌పీ ధర రూ.266 మాత్రమే ఉంది. అంటే రూ.4 అదనంగా తీసుకుంటున్నారు. సొసైటీలకు తక్కువ సరుకే ఇస్తుండడంతో రైతులకు సరిపడ దొరకడంలేదు. దీంతో వ్యాపారులు, ఆగ్రో రైతు సంఘాలను ఆశ్రయించి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో 157 పీఏసీఎస్‌లున్నాయి. వీటి పరిధిలో యూరియా విక్రయాలు చేస్తున్నారు. మండలానికి ఒకటి రెండే సొసైటీలున్నాయి. కొత్త మండలాల్లో సొసైటీలే లేవు. దీంతో స్థానికంగా వ్యాపారుల వద్దనే రైతులు యూరియా కొనాల్సి వస్తుంది.

యూరియా బస్తా రూ.300

యూరియా బస్తా కావాలి అని అడిగితే చాలు స్టాక్ లేదంటున్నారు. సరుకు లోడైంది కానీ..! లారీలు రాలేదంటున్నారు. ఎప్పుడొస్తదని అడిగితే ఒకటి రెండు రోజులు పట్టొచ్చంటున్నారు. యూరియా దొరుకుతలేదయ్యా..! అంటూ నిస్సాయత వ్యక్తం చేస్తూ రైతుల్ని నొప్పించకుండా అధిక ధరకు ఒప్పిస్తున్న పరిస్థితి ఉంది. నాగార్జున, ఇఫ్కో ఇతర కంపెనీల యూరియా బస్తా ఎంఆర్‌పీ ధర రూ.266 మాత్రమే ఉంది. అంతకే రైతులకు అమ్మాలి. కానీ..! సరుకు లభ్యత లేక బ్లాక్‌లో కొంటున్నామని వ్యాపారులు చెప్పడంతో వ్యవసాయ అధికారులే రూ.280 వరకు అమ్ముకోవచ్చని మౌఖికంగా చెబుతున్నారు. దీంతో రైతులు రసీదు రూ.280 రాసి పైకం మాత్రం రూ.300 తీసుకుంటున్నారు. జిల్లాల్లో వరుసగా వర్షాలు పడుతుండడంతో పత్తి, చెరకు, మొక్కజొన్న, సోయాబీన్, పెసర, వరినార్లు, కూరగాయాలు, పండ్లు, పూల తోటలు పచ్చబడి ఏపుగా పెరిగేందుకు యూరియా వేస్తున్నారు. రైతులు దుకాణాల వద్దకు ఎగబడే సరికి సరుకు కొతర సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. పాత మెదక్ జిల్లాలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. మెదక్, పాపన్నపేట, పెద్ద శంకరంపేట, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట, నిజాంపేట ఎరువుల వ్యాపార కేంద్రాలుగా ఉన్నాయి. సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, జోగిపేట, గుమ్మడిదల, గజ్వేల్, చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక వంటి ప్రాంతాల్లోనూ ఫర్టిలైజర్ వ్యాపారాలు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే బొగ్గుగనుల వేలంపాట

- రాష్ట్రంలోని బొగ్గు గనులను సింగరేణి ప్రభుత్వరంగ సంస్థకు ఇవ్వాలి
- సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
- పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ల ఎదుట ధర్నా





నవతెలంగాణ-సంగారెడ్డి/సిద్దిపేట

కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే కేంద్ర బీజేపీ సర్కార్ బొగ్గు గనుల వేలంపాటకు తెరతీసిందని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, సిద్దిపేట జిల్లా జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిలు ఆరోపించారు. ఆ వేలం పాటను తక్షణమే ఉపసంహరించుకుని సింగరేణికి నేరుగా కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర వామపక్షాల పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గొల్లపల్లి జయరాజు ఆధ్వర్యంలో, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆముదాల మల్లారెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని శ్రావణ పల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదన్నారు. సింగరేణి కంపెనీ కూడా ప్రయివేటు సంస్థలతో వేలంపాటలో పోటీపడాలనే స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలం పాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం కల్పించడం సరికాదన్నారు. రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. బొగ్గు గనులన్నీ ప్రయివేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముం టుందని.. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటు సంస్థలకు కట్టబెట్టిందన్నారు. అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నదని విమర్శించారు. గత పదేండ్లలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టిందన్నారు. ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గుగనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న దన్నారు. రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత కూడా సింగరేణి సంస్థకే చెందుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాల్లో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రయివేటుకు అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమననీతిని ప్రజానీకం ఖండించాలన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేగంగా జరిగితే విద్యుత్తు ధర విపరీతంగా పెరుగుతుందన్నారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడుగంటి పోయాయని.. కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతు న్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాక్‌లను కూడా తక్షణమే సింగరేణికి అప్పగించాలన్నారు. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగు ణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, నర్సింలు, నాయకులు అశోక్, రాజయ్య, కృష్ణ, శివ కుమార్‌లు పాల్గొనగా, సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ళ బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, సంద బోయిన ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట్ మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నర్సయ్య, బండ కింద అరుణ్ కుమార్, తిప్పారం శ్రీనివాస్, జాలిగాపు శిరీష, తాడూరి రవీందర్, నాయకులు కనుక చారి, తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, బోయిని మల్లేశం, గొర్రె శ్రీనివాస్, కొమురయ్య, కనకయ్య, ఆముదాల రంజిత్ రెడ్డి, బొమ్మిడి సాయి, నాచారం శేఖర్, ఇప్పకాయల శోభ, దండు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-సంగారెడ్డి



అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ అన్నారు. విద్యారంగా సమస్యల పరిష్కారానికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం కోసం శుక్రవారం హైదరాబాద్ వెళ్తున్న తమను సంగారెడ్డి చౌరస్తాలో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారన్నారు. ఇది సరైన పద్దతి కాదన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి అణగారిన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సర్కార్ తెచ్చిన 'నూతన జాతీయ విద్యా విధానం-2020' ద్వారా శ్రామిక వర్గాల పిల్లలకు, పేద విద్యార్థులకు విద్య దూరమయ్యే పరిస్థితి ఉన్నదన్నారు. విద్యారంగంలో సైంటిఫిక్ టెంపర్ పెంచే విద్యా విధానాన్ని కొనసాగించకుండా, మూఢ విశ్వాసాలను పుక్కిటి పురాణాలను, కాలం చెల్లిన సాంప్రదాయాలను, మనవాద సిద్ధాంతాలను సిలబస్‌లో ప్రవేశపెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంను ఎదుర్కొంటుందన్నారు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రధానంగా విద్యారంగాన్ని కోలుకోలేని విధంగా ధ్వంసం చేశారన్నారు. ధ్వంసమైన విద్యారంగాన్ని పునర్ నిర్మించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించడంతో పాటు మొత్తం విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరముందన్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా నాయ కులు అర్జున్, సిద్ధార్థ్, బన్నీ, అఖిల్ నిఖిల్ తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రాయపోల్



ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కనబడక మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం ఎల్కల్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. బేగంపేట పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపోల్ మండలంలోని ఎల్కల్ గ్రామానికి చెందిన జాల యాదయ్య (55) వ్యవసాయం చేసుకుంటూ, గ్రామంలో బస్ స్టాప్ వద్ద హోటల్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఇటీవల గ్రామంలో నూతనంగా ఇల్లును నిర్మించుకున్నారు. ఇంటి నిర్మాణం కోసం వారి వద్ద ఉన్న డబ్బులతో పాటు అదనంగా రూ. 4 లక్షలు అప్పు చేశారు. తరచూ ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పు ఎట్లా తీర్చాలని మదనపడుతుండేవాడు. యాదయ్య అప్పుడప్పుడు రాత్రి సమయంలో హోటల్ లోనే నిద్రించేవాడు. గురువారం రాత్రి కూడా భోజనం చేసిన తర్వాత నేను హోటల్‌లోనే పడుకుంటానని వెళ్ళాడు. అలా వెళ్లిన యాదయ్య ఉదయం ఇంటికి తిరిగి రాలేదు. యాదయ్య ఆచూకీ కోసం గ్రామంలో వెతికిన ఎక్కడ దొరకలేదు. గ్రామంలో ఉన్న సెల్ టవర్ కి పురుగుల మందు సేవించి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వాళ్లు అక్కడికి వెళ్లి చూసేసరికి యాదయ్య అప్పటికే మృతిచెందాడు. పోలీసులకు సమాచారం అందించగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పు తీర్చే మార్గం కనబడక యాదయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య జాల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్సై భువనేశ్వర్ తెలిపారు.

హుస్నాబాద్‌ను అన్ని రంగాల్లో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

- సమస్యల పరిష్కారానికి అధికారులు శక్తివంచన లేకుండా పని చేయాలి
- విద్యా, వైద్యం, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం
- పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక కృషి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామాలలో ప్రజాప్రతినిధుల పదవీ కాలం పూర్తయినందున అధికారులే ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హుస్నాబాద్‌లోని ఐఓసీ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో ఐదు గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న చేనేత, వ్యవసాయ ఆధారిత రంగాలతో పాటు పలు పథకాలను రైతులు పేద వర్గాలకు అందేలా చొరవ చూపాలని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో రోడ్ల పరిస్థితి తాగునీటి వ్యవస్థ, ఇరిగేషన్ ప్రాజెక్టుల స్థితిగతులపై అధికారులంతా ఒక రూట్ మ్యాప్ తయారుచేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గిరిజనులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమల కల్పనకు కృషి చేస్తానని వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల వివరాలను సేకరించి ల్యాండ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్‌తో పాటు ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు అధికారులు రూపొందించాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు. ఆన్ గోయింగ్ వర్క్స్‌కు సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. గౌరవెల్లి, దేవాదుల, ఎస్సారెస్పీ మిడ్ మానేర్ ప్రాజెక్టుల ద్వారా హుస్నాబాద్ రైతాంగానికి సాగునీరు అందేలా ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. సాగునీటికి రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు. నియోజకవర్గంలో విద్యా, వైద్యం వ్యవసాయం, పాడిపంట, వ్యవసాయ ఆధారిత రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఇక్కడ పాల ఉత్పత్తి అధికంగా జరుగుతున్నదని, పశుసంపద పరిరక్షణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు, నిరుద్యోగులు యువత స్వయం ఉపాధికి చేపలు, గొర్లు, మేకల పెంపకం తో పాటు డైరీ ఫామ్స్ ఏర్పాటుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. హుస్నాబాద్ నుంచి చేపలు మేకలు, గొర్లు హైదరాబాద్ కు ఎగుమతి చేసేలా ప్రత్యేక దృష్టి సారిస్తానని మంత్రి పేర్కొన్నారు.

టూరిజం స్పాట్‌కు అనుకూలం

హుస్నాబాద్ ప్రాంతం టూరిజం స్పాట్ కు అనుకూలంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ మేరకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు, ఎల్లమ్మ దేవాలయం, శనిగరం ప్రాజెక్టు, మహాసముద్రం, రాయికల్ జలపాతం సర్వాయిపేట, పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హుస్నాబాద్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

గౌరవెల్లి, దేవాదుల ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన మేరకు ఆయకట్టుకు సాగునీరు అందించేలా సత్వరమే అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు వైద్య సహాయం అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. పంచాయతీరాజ్ అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. స్వశక్తి సంఘాల బలోపేతానికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు మిక్కిలినేని మను చౌదరి, పమేలా సత్పతి, ప్రావీణ్యతో పాటు అదనపు కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శనివారం | 06 జులై 2024 | www.navatelangana.com

'ఛలో హైదరాబాద్' పేరిట రాత్రికి రాత్రే అరెస్టులు



నవతెలంగాణ-సదాశివపేట

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నదనే నెపంతో సదాశివపేటలో పోలీసులు రాత్రి 12 గంటలకు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు ప్రశాంత్‌లను అరెస్టు చేసి స్టేషన్ తరలించారు. అయితే ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అసలు ఛలో హైదరాబాద్ పిలుపే లేదని.. అలాంటిది అర్ధరాత్రి వేళ తమను అరెస్టు చేయడం దారుణమని పలువురు విద్యార్థి నాయకులు ఆరోపించారు. విద్యార్థి నాయకులపై పోలీసుల వేధింపులు ఆపాలన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేసే హక్కులను హరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కాలుష్య సమస్యను పరిష్కరించాలని ఎంపీకి వినతి



నవతెలంగాణ-జిన్నారం, ఐడీఏబొల్లారం

మండల పరిధిలోని కాజిపల్లి కాలుష్య సమస్యను పరిష్కరించాలని కోరుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు కాజిపల్లి కాలుష్య నివారణ సమితి జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందం దండే రమాకాంత్, బీజేపీ జిల్లా సీనియర్ నేత అందూర్ కురుపల్ నర్సింగ రావు, బీజేపీ మండలాధ్యక్షులు జగన్ రెడ్డి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. జిన్నారం మండలాన్ని కాలుష్యం బారినుంచి పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారని వారు సంతోషం వ్యక్తం చేశారు.

సుస్థిర వ్యర్థాల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు

నవతెలంగాణ-పటాన్‌చెరు

'సుస్థిర వ్యర్థాల నిర్వహణ-వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, ఐపీఎల్‌ఏ అంతర్జాతీయ ఫోరమ్ 2024 పేర్ది 14వ అంతర్జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులతో చర్చలు, విజ్ఞాన భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ యేడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు ఈ సదస్సును హైబ్రిడ్ విధానంలో నిర్వహించనున్నట్టు నిర్వాహకులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 60 దేశాల నుంచి 800 నుంది ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ సమావేశంలో వ్యర్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అనేక ఇతివృత్తాలు, వ్యర్థాలు, విధానాలు, నిబంధనలు, ఇంజనీరింగ్, సాంకేతికత, సామాజిక, వ్యాపారం, పరిశ్రమలు, వ్యవస్థాపకత వంటివి ఉంటాయని తెలియజేశారు. సదస్సులో భాగంగా కీలకోపన్యాసాలు, ప్లీనరీ చర్చలు, ప్రత్యేక సాంకేతిక కార్యక్రమాలు, ప్యానెల్ చర్చలు వంటివెన్నో ఉంటాయన్నారు. విద్యారంగ ప్రతినిధులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలలో పనిచేసేవారు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, ఆరోగ్య పరిరక్షణ సంస్థలు, ఇతర ఆసక్తిగల వారు సెప్టెంబర్ 15లోపు consWm.ce@gmail.com / icon-swmce@gitam.edu సమర్పించాలని సూచించారు. నిర్దిష్ట ప్రవేశ రుసుం చెల్లించి వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్‌లో సదస్సుకు హాజరు కావచ్చని, అలాగే కాన్ఫరెన్స్ ఈ- ప్రొసీడింగ్‌లను కూడా ప్రచురిస్తామన్నారు. ఈ సదస్సుతో పాటు, స్కూల్ కాంగ్రెస్, హ్యాకథాన్, ఇండస్ట్రీ ఎక్స్ పో, ప్రీ-కాన్ఫరెన్స్ డాక్టోరల్ వర్క్ షాప్‌ను నవంబర్ 27న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె.ఘోష్ 98300 44464, నిర్వాహకుడు డాక్టర్ వై ఎల్.పీ. థోరస్ 888 678 5076లను సంప్రదించాలని సూచించారు.

మండల ప్రతేక అధికారిగా రమాచారి

నవతెలంగాణ-మునిపల్లి

ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో మునిపల్లి మండల ప్రత్యేక అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమాచారిని నియమించారు. కాగా రమాచారికి ఎంపీడీఓ డాక్టర్ హరినందన్‌రావు, ఇన్చార్జ్ ఎంపీఓ నాగలక్ష్మి సూపరింటెంట్ రామాచారి, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఐటీసీ బొల్లారం యూనిట్ బీఆర్‌టీయూ కార్యవర్గం, జనరల్ సెక్రటరీ కె.సాంబ శివరావు, ఎంఎస్‌రెడ్డి, జేవీఆర్, సుబ్బారావు, దేవేందర్, శంకర్ నారాయణలు రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

రాజకీయ నాయకులకు పదవీ విరమణ ఉండదు



నవతెలంగాణ-రాయికోడ్

రాజకీయ నాయకులకు పదవి విరమణ ఉండదని మాజీ సర్పంచ్ హనుమంతు అన్నారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సారా మమత అశోక్‌ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాల్లో ఇంకా ఉన్నత పదవులు పొందాలన్నారు. అనంతరం వైస్ ఎంపీపీ మమత అశోక్ మాట్లాడుతూ.. తనను అతి చిన్న వయసులో తమ గ్రామం నుంచి ఇండిపెండెంట్ ఎంపీటీసీగా ఎన్నుకొని మండల వైస్ ఎంపీపీగా పదవి బాధ్యతలు అప్పగించారన్నారు. మండలంలో ఎంపీపీగా కొనసాగిన వ్యక్తి పదవి కాలంలో మరణించడంతో సుమారు మూడేండ్లు మండల పరిషత్ అధ్యక్షురాలిగా కొనసాగే అవకాశం లభించిందన్నారు. ఎంపీపీ పదవి కాలంలో మండలంలో, తమ స్వగ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. గ్రామ ప్రజల రుణం ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు. పదవి కాలంలో ప్రజాక్షేత్రంలో ఉండి పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలందించామన్నారు. చేసిన అభివృద్ధి చేసిన పనులు, సేవలు ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. భవిష్యత్తు రోజుల్లో కూడా గ్రామ ప్రజలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య ,పంచాయతీ కార్యదర్శి పాండు, శేఖర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వృథాగా మిషన్ భగీరథ నీరు



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపునకు చిల్లులు పడి గత కొన్ని నెలలుగా నీరు వృథాగా పోతు న్నది. అయినప్పటికీ అధికారులు కనీ సం మరమ్మతులు చేయించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన వట్‌పల్లిలోని మిషన్ భగీరథట్యాంకులోనికి అవుట్ గోయింగ్ పైపు ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అయితే పైపు చిల్లులు పడి ట్యాంకులోనికి నీరు చేరకుండానే వృథాగా పోతున్నది. ఈ దుస్థితి గత కొన్ని నెలలుగా కొనసాగుతూనే ఉన్నది. అయినప్పటికిఈ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాగునీటి సరఫరాకు ప్రభుత్వం లక్షలు వెచ్చిం చిన ప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని మండి పడు తున్నారు. సదరు పైపునకు మరమ్మత్తులు చేపట్టి లేదా నూతన పైపును అమ ర్చి నీటి వృథాను అరికట్టాలని ఆర్డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ అధికారులకు, ఆపరే టర్లకు సమాచారం ఇస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి.. నీటి వృథాను అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మండలంలో జోరుగా పేకాట

అటవీ ప్రాంతాలు, హెూటల్లే అడ్డాలు

నామమాత్రంగా అధికారులు దాడి

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా జోరుగా పేకాట ఆడుతుండడంతో మండలం పేకాటకు అడ్డాగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాల్లో చెట్లు పొదలు, హెూటళ్లే అడ్డాగా పేకాట రాయులు లక్షల రూపాయలతో ఆటలు ఆడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ జూదం వ్యవహారంపై మొక్కుబడిగా దాడులు చేస్తున్నారు తప్పా.. పూర్తిగా నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. గుట్టుగా నడుస్తున్న మూడుముక్కలాటతో ఎంతోమంది ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. పేకాటకు కళ్లెం వేయాలని పలువురు కోరుతున్నారు.

వినాయకసాగర్ వద్ద 'క్లీన్ ఇండియా.. హెల్తి ఇండియా'



నవతెలంగాణ-సంగారెడ్డి

శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షులు ద్వారక రవి అధ్యక్షతన సంగారెడ్డి పట్టణంలోని పెద్దచెరువు వినాయకసాగర్ వద్ద క్లీన్ ఇండియా.. హెల్తి ఇండియా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చెరువులు, కుంటల్లోని ప్లాస్టిక్, చెత్తలాంటి వ్యర్థాలను తొలగించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరి అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే పాల్గొని చెత్త తొలగించారు. అనంతరం గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ.. మంచి నీరు, స్వచ్ఛమైన గాలిని ప్రజలకు అందించడమే ప్రధాని నరేంద్ర మోడీ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ మందుల నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయ్ కుమార్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆసుపత్రి కోసం..

ఉద్యమం ఉధృతం

జహీరాబాద్‌లో 50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమం ఉగ్రరూపం దాల్చుతున్నది. నియోజకవర్గం నుంచి ఈఎస్ఐ సంస్థకు లక్షల రూపాయలు ప్రతినెలా ఆదాయం వస్తున్నప్పటికీ.. కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడంతో సీఐటీయూ ఉద్యమం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలో యూనియన్ ఆధ్వర్యంలో ఇప్పటికే కలెక్టర్‌కు, ఎమ్మెల్యే మాణిక్‌రావుతో పాటు ఆర్డీవో, తహసీల్దార్, వివిధ శాఖల అధికారులకు వినతి పత్రాలను అందించారు. కాగా వైద్యశాలను ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఉద్యమంలో భాగంగా ప్రతీ పరిశ్రమ వద్దకు వెళ్లి కార్మికులందరి సంతకాలను సేకరిస్తున్నారు. సేకరణ పూర్తైన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించనున్నారు.

- జహీరాబాద్‌లో 50 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని సీఐటీయూ డిమాండ్
- అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు
- కార్మికుల నుంచి సంతకాల సేకరణ

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంతంలోని వివిధ పరిశ్రమల్లో 13 నుండి 14 వేల పైన కార్మికులు ఈఎస్ఐ కార్డులు కలిగి ఉన్నారు. అలాంటి కార్మికుల వద్ద నుంచి ప్రతీనెలా ఈఎస్ఐ బోర్డుకు రూ.23 నుండి 27 లక్షల ఆదాయం అందుతున్నది. అయినప్పటికీ కార్మికుల సంక్షేమానికి స్థానికంగా ఆసుపత్రి లేకపోవడం గమనార్హం. పైగా ఈఎస్ఐ వైద్యశాలపై ఆధారపడిన వారు సుమారు 50 వేల మంది పైనే ఉంటారని కార్మికులు అంచనా వేస్తున్నారు. ఒక ఈఎస్ ఐ కార్డుకు కార్మికుడితోపాటు భార్య పిల్లలు తల్లిదండ్రులకు కూడా వైద్య సౌకర్యాలు అందుతాయి. ప్రస్తుతం జహీరాబాద్‌లో ఉన్న డిస్పెన్సరీల రోజుకు 175 నుండి 250 మంది కార్మికుల కుటుంబాలు ఓపి సేవలను వినియోగిం చుకున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికంగా ఆసుపత్రి నెలకొల్పాలనే డిమాండ్ బలంగా వస్తున్నది.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

రానున్న రోజుల్లో పరిశ్రమల హబ్‌గా జహీరాబాద్..

జహీరాబాద్‌లో జాతీయ పెట్టుబడి దారుల సంస్థ (నిమ్జ్) ఏర్పాటు అవడంతో.. అందులో వివిధ రకాల భారీ పెట్టుబడుల పరిశ్రమల అగ్రిమెంట్లు జరుపుతు న్నాయి. నిమ్జ్‌లో పరిశ్రమలు ప్రారంభమైతే ఒక్కొక్క పరిశ్రమలో కనీసం 10,000 పైనే ఉద్యోగాలు లభిస్తాయని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. దాంతో జహీరాబాద్ ప్రాంతంలో కార్మికుల సంఖ్య గణనీయంగా పెరగనున్నది. ఈ క్రమంలో జహీరాబాద్‌లో 50 పడకల వైద్యశాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఉద్యమం మొదలైంది.

రూ.21 వేల పరిమితిని పెంచాలి..

ప్రస్తుతం ప్రతీనెల రూ.21వేలు జీతాన్ని పొందుతున్న కార్మికులకు మాత్రమే ఈఎస్ఐ సౌకర్యాన్ని ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. కానీ నేడు నిత్యవసర వస్తువులు వస్తువులతోపాటు వివిధ రకాల ధరలు పెరుగుతున్న దృష్ట్యా ఈఎస్ఐ స్థాయిని రూ.21 వేల నుంచి రూ.35 వేలకు పెంచాలని కార్మికులు కోరుతున్నారు.

దయనీయ స్థితిలో డిస్పెన్సరీ..

జహీరాబాద్‌లోని ఈఎస్ఐ డిస్పెన్సరీ ఎప్పుడు తెర్చుకుంటుందో.. ఎప్పుడు మూతపడుతుందో తెలియని పరిస్థితి దాపరించింది. దాంతో కార్మికులు, వారి కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జహీరాబాద్ ప్రాంతం నుంచి ప్రతినెల రూ.20 నుంచి 23 లక్షల ఈఎస్ఐ చేరుతున్నా.. నేటికీ అద్దె భవనంలో కొనసాగుతు ఒడడం గమనార్హం.

రెండు నెలలు డిస్పెన్సరీ బంద్..

ప్రస్తుతమున్న డిస్పెన్సరీ వివిధ కారణాలతో రెండు నెలల పాటు బంద్ ఉండడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాంతో కార్మికుల కుటుంబాలపై రూ.17 నుండి 24 లక్షల ఆర్థిక భారం పడినట్టు కార్మికులు తెలిపారు.



కార్మికుల నుంచి సంతకాల సేకరిస్తున్న నాయకులు..

పటాన్చెరుకు వెళ్లాల్సి వస్తోంది



జహీరాబాద్‌లో ఈఎస్ఐ వైద్యశాల లేకపోవడంతో చిన్నచిన్న సమస్యలకు సైతం పటాన్చెరు వరకు వెళ్లాల్సి వస్తోంది. జహీరాబాద్‌లోనే ఈఎస్ఐ 50 పడకల వైద్యశాలను ఏర్పాటు చేయాలి.

– మహమ్మద్ అలీ, కార్మికుడు

వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు



మా కుటుంబంలోని వృద్ధులు, వికలాంగులకు చిన్న చిన్న సమస్యలు వచ్చినా.. పటాన్‌చెరు ఈఎస్ఐ వైద్య శాలకు తీసుకు వెళ్లాల్సి వసోంది. దాంతో ఆర్థిక భారంతో పాటు అనేక రకాల సమస్యలు ఎదురవుతు న్నాయి. కాబట్టి ఇక్కడే ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.

– మోహన్, కార్మికుడు

వైద్యశాల ఏర్పాటుకు పూర్తి మద్దతు



ఈఎస్ఐ వైద్యశాల కోసం సీఐటయూ ఆధ్వర్యంలో చేస్తున్న ఉద్యమానికి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఈఎస ఐ బోర్డు తక్షణమే స్పందించి జహీరాబాద్‌లో 50 పడకల వైద్యశాలను ఏర్పాటు చేయాలి.

– పి.రాజిరెడ్డి, సీఐటీయూ మహేంద్రఅండ్‌మహేంద్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి

ఆసుపత్రి సాధించే వరకు ఉద్యమం ఆగదు



జహీరాబాద్‌లో 50 పడకల ఈఎస్ఐ వైద్యశాలను సాధించేంత వరకు ఉద్యమం ఆపబోం. డిస్పెన్సరీ బంద్ కావడంతో కార్మికులు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీరోజు 150 నుంచి 250 మంది కార్మికులు డిస్పెన్సరీకి వెళ్తుంటారు. అయితే ప్రస్తుతమున్న డిస్పెన్సరీలో కూడా కనీస సౌకర్యాలు, వైద్య సదుపాయాలు లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. వెంటనే 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి.

-ఎస్.మహిపాల్, సీఐటీయూ జిల్లా సహాయ కారదర్శి

బొగ్గు బావుల ప్రయివేటీకరణ ఆపాలి


- శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి
- సింగరేణిని ప్రైవేట్ చేస్తే కార్మిక వర్గం కదం తొక్కుతోంది
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్

నవతెలంగాణ-సంగారెడ్డి

బొగ్గు బావుల ప్రయివేటీకరణ ఆపాలని.. సింగరేణికే శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ కేటాయించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బావుల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలుపుమేరకు సంగారెడ్డిలోని కలెక్టర్ ఆఫీస్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత బీజేపీ ప్రభు త్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి తహతాహపడుతున్నదన్నారు. సింగరేణి సంస్థ బ్రిటిష్ కాలంలోనే ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నదన్నారు. నాటి నుంచి నేటి వరకు లాభాల్లో గడుస్తూ.. కేంద్ర, రాష్ట్రాలకు డివిడెన్స్ పన్నుల రూపంలో ప్రతీయేడు సుమారు రూ.8000 కోట్లు చెల్లిస్తున్నదన్నారు. పదేండ్ల కాలంలో రూ.49 వేల కోట్లకు పైగా కేంద్రానికి సింగరేణి చెల్లించిందని.. అలాంటి లాభాల్లో నడుస్తున్న సంస్థను ప్రయివేటుపరం చేయడం సరికాదన్నారు. వెంటనే వేలాన్ని రద్దుచేసి శ్రావణపల్లి బ్లాకును సింగరేణికి అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్‌లో భాగంగా బొగ్గు బావులను ప్రైవేటీకరణ ద్వారా 2025 నాటికి సుమారు రూ.28,747 వేల కోట్లు సంపాదించాలని చూస్తున్నదన్నారు. వేలాదిమంది కార్మికులు కష్టపడి పనిచేస్తున్నారని లక్షలాది మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతున్న బొగ్గు బావుల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం సత్తా ఏంటో చూపించాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. సింగరేణి సంస్థ పరిరక్షణకు, శ్రావణపల్లి బొగ్గు బ్లాకు సింగరేణి సంస్థ కేటాయించాలని జరిగే పోరాటంలో అన్ని కార్మిక సంఘాలు కలిసికట్టుగా ముందుకెళ్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రాన్ని గట్టిగా ప్రతిఘటించి బొగ్గు బ్లాక్‌లు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లేష్, జి.సాయిలు, ఐఎన్‌టీయూసీ నాయకులు రాజేందర్ రెడ్డి, సుందర్, సీఐటీయూ నాయకులు యాదగిరి, శ్రీనివాసరెడ్డి, అనంతరావు, శివ, ప్రవీణ్, తిరుపతి, సంతోష్, వేణు, ఏఐటీయూసీ నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-రాయికోడ్

బంగ్లాపై పడుకున్న ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని శంశోదీన్ పూర్ గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాల విట్టల్ జహీరాబాదులోని జేజే కన్స్ట్రక్షన్‌లో జెసిబి డ్రైవర్‌గా పని చేస్తున్నాడన్నారు. అయితే అనారోగ్యం కారణంగా గత నాలుగు రోజులుగా ఆయన ఇంటి వద్దనే ఉంటున్నాడు. గురువారం సాయంత్రం 7:00 సమయంలో పొలం వద్ద నుంచి ఇంటికి వచ్చి ఇంటిపైన బంగ్లా మీద పడుకున్నాడు. రాత్రి 9 గంటల సమయంలో ఆయన భార్య బంగ్లా మీదికి వెళ్లి చూడగా కనిపించలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ దొరకలేదు. దాంతో వారి కుమారుడు శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా విట్టల్ వెళ్ళినప్పుడు నల్లని ప్యాంటు, గోధుమ రంగు షర్టు తెలుపు బనియన్ ధరించాడని.. ఎత్తు 5 అడుగుల 4 అంగుళాలు, చామన చాయ రంగు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

జోగిపేట ప్రభుత్వాసుపత్రికి రూ.2 కోట్లు మంజూరు

- త్వరలో నర్సింగ్ కళశాలకు శంఖుస్థాపన
- జోగిపేట ఆసుపత్రిలో మెరుగైన సేవలు
- డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సంగారెడ్డి

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.2 కోట్లు మంజూరు అయ్యాయని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సంగారెడ్డి తెలిపారు. జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరిన్ని మౌలిక వసతుల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నిధులు మంజూరు చేయించారన్నారు. అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజ్, కాంపౌండ్ వాల్, నూతనంగా మార్చురీ రూమ్, ఆస్పత్రి భవనానికి పెయింటింగ్ వంటి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. ఆందోల్ గురుకుల పాఠశాల సమీపంలో 150 పడకల ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం ఏడెకరాల స్థలానికి కేటాయించిందన్నారు. ఈ ఆస్పత్రిలో మాతాశిశు సంరక్షణ కేంద్రం ఉంటుందన్నారు. త్వరలోనే ఆయా పనులకు మంత్రి దామోదర్ శంకుస్థాపన చేస్తారన్నారు. ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత ఉన్నది వాస్తవమేనని, ప్రస్తుతం బదిలీల ప్రక్రియ కొనసాగుతుందని, బదిలీల ప్రక్రియ పూర్తికాగానే నూతనంగా డాక్టర్ల నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జోగిపేట ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఆర్థోపెడిక్, ఫిజీషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్లు ఉన్నారని, సుమారుగా నెలకు 60 నుంచి 70 వరకు ప్రసూతి ఆపరేషన్లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు వచ్చే ప్రతి ప్రోత్సాహకాన్ని అందిస్తున్నా మన్నారు. వైద్య సేవలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని జిల్లా న్యాయ సేవాదికర సంస్థ సెక్రటరి, సీనియర్ జడ్జి రమేశ్ అన్నారు. జిల్లా న్యాయ సేవాదికర సంస్థ, జిల్లా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళ సాధికారత కేంద్రం భేటీ బచావో-భేటీ పడావో అధ్వర్యంలోలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ సంయుక్త అవగాహన కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ స్కూల్ పోతిరెడ్డిపల్లిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జి రమేశ్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజంలో విద్య అభివృద్ధిలో అందరూ బాధ్యత వహించాలన్నారు. భారత రాజ్యాంగం, నూతన చట్టాలు, శిక్షలు, బాలల హక్కులు, హెల్ప్‌లైన్ నంబర్స్, ఆరోగ్య సూచనలు, సైబర్ నేరాలు, భ్రూణ హత్యలు వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు లేకుండా ఈ ప్రపంచం లేదని.. కాబట్టి ఆడపిల్లలను రక్షించాలన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కే లలిత కుమారి మాట్లాడుతూ.. పిల్లల రక్షణ విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. చదువు అందరికీ అవసరం, చదువు వ్యక్తి జీవితాన్ని మారుస్తుందని.. చదువును ఎప్పుడూ చులకనగా చూడొద్దన్నారు. బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, బాల కార్మికుల నిర్మూలన, మొబైల్ ఫోన్లు వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఎప్పుడు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశం, డీసీపీఓ రత్నం, మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, హెచ్ఎం విద్యాసాగర్ పాల్గొన్నారు.

కేతకీలో భక్తుల సందడి



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కర్నాటక, మహారాష్ట్రలతో పాటు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకు న్నారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులు క్యూలో బారులు తీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది, ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అదేవిధంగా మండల పరిధిలోని బర్దీపూర్, మాచ్నూర్ గ్రామ శివారులోని రామేశ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

నేడు కేతకీ హుండీ ఆదాయం లెక్కింపు...

మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని నేడు(శనివారం) లెక్కించనున్నట్టు ఆలయ ఈవో శశిధర్ తెలిపారు. ఉదయం 11 గంటల హుండీ లెక్కింపు ఉంటుందన్నారు.

మొక్కలు నాటిన నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల భాగంగా శుక్రవారం రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపుమేరకు జోగిపేటలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు ప్రబాత్‌కుమార్, నవీన్, మానయ్య, శ్యామా గౌడ్, సతీష్, జగన్నాథం, నర్సింలు, మహేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు కేవీపీఎస్ సామాజిక శిక్షణా తరగతులు

నవతెలంగాణ-సంగారెడ్డి

కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులను సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్‌లో నేడు, రేపు నిర్వహించనున్నట్టు సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ తెలిపారు. ఈ తరగతులు ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు హాజరవుతున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ తరగతులు బోధిస్తారన్నారు. సమాజంలో నేటికీ కుల సమస్య తీవ్రంగా ఉన్నదని.. దేశవ్యాప్తంగా దళితులు గిరిజనులపై కుల వివక్ష దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా పెత్తందారులకు చుట్టాలుగా మారుతున్నాయన్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు పై దాడి జరుగుతున్నదన్నారు. ఈ రెండు రోజులపాటు జరిగే క్లాసుల్లో రాజ్యాంగం, రిజర్వేషన్లు సామాజిక అనేక అంశాల పైన చర్చ జరుగుతుందన్నారు. కాబట్టి పెద్ద సంఖ్యలో హాజరై ఈ తరగతులను జయప్రదం చేయాలన్నారు.

సమిష్టి కృషితో ప్రజలకు మెరుగైన పాలన



నవతెలంగాణ-న్యాల్‌కల్

గ్రామాల్లో ప్రత్యేక పాలనలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని నూతన మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి అన్నారు. ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో డిప్యూటీ కమిషనర్(కార్మిక విభాగం) రవీందర్‌రెడ్డిని న్యాల్కల్ మండల నూతన ఆఫీసర్‌గా నియమించగా.. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో వర్షాకాలం వనమహెూత్సవం మొక్కలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఇంటి పన్నుల చెల్లింపు, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎంపీడీవో సురేష్, ఈజీఎస్ ఏపీవో రంగారావు, పంచాయతీ సెక్రెటరీ లు రవీందర్, సంతోష్ కుమార్, చరణ్ రాజ్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.



ఘనంగా సన్మానం..

రవీందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయనను, ఎంపీడీవో సురేష్‌ను, సిబ్బంది శ్రీనివాస్‌ను పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, అశోక్ పాటిల్, రఫీ యేద్దీన్, నిసరోద్దీన్, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.6.21 లక్షలు

నవతెలంగాణ-కౌడిపల్లి



తునికి నల్ల పోచమ్మ హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించగా రూ.6.21 లక్షలు వచ్చినట్లు ఆలయ ఈవో రంగారావు తెలిపారు. దేవదాయ శాఖ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్ మాట్లాడుతూ లెక్కించగా వచ్చిన ఆదాయం ఆలయ కమిటీ ఖాతాలో జమ చేస్తామన్నారు. అనంతరం వచ్చిన ఆదాయం ఆలయ అభివృద్ధికి భక్తుల సౌకర్యార్థం ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ చారి, పర్వతాలు, ఆలయ మాజీ చైర్మన్ సాయ గౌడ్, ఆలయ సిబ్బంది రాజు భక్తులు ఉన్నారు.

నవతెలంగాణ
మనుగడ తెలుగు దినపత్రిక
3
మెదక్
శనివారం | 06 జులై 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్‌లో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రమేష్ బాబు, శ్రీనివాస్‌లకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. గత దశాబ్ద కాలం నుంచి పాఠశాలకు వారు చేసిన సేవలను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ యాడారం ఇంద్ర, మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ కొనియాడారు. అదేవిధంగా బదిలీపై వచ్చిన నూతన ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమార స్వామిలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి, అర్జున్ పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం శివంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలు చెల్లించడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వాలు మారినా పంచాయతీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సీతక్కను, ఐదుసార్లు కలిసి పంచాయతీ కార్మికుల సమస్యలు విన్నవించినప్పటికీ ఆమె పరిష్కరిస్తామని చెప్తున్నారు తప్ప సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. వేతనాలు రాక కార్మికులు వారి కుటుంబాలను పోషించాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామ పంచాయతీలలో కార్మికులు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు పనులకు హాజరు కాకపోతే వేతనాలు కట్ చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26000లు ఇవ్వాలని కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, అధికారులకు వేతనాలు సరైన సమయంలో నెల నెల తీసుకుంటున్నారని గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం నెలనెలా చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం



ఎంపీఓ తిరుపతిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు శంకర్, బాలకృష్ణ, స్వామి, వసంత, కృష్ణ, వెంకటేష్, భాస్కర్, నరసింహులు పాల్గొన్నారు.

సీఐను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ నూతన సీఐ రంగకృష్ణను జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో నాయకులు, జై హనుమాన్ రియల్ ఎస్టేట్ ప్రతినిధులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ తూప్రాన్ సర్కిల్ పరిధిలో శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా విధులు నిర్వహించడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రమేష్, తాటి విశ్వం, నాగరాజుగౌడ్, పన్నీరురాము, బలరాం రెడ్డి, తూప్రాన్ మండల ఆర్ఎంపీ, పీ.ఎం.పీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అప్సర్ భాయ్, దొంతి యాదగిరి, డాక్టర్ ఆంజనేయులు, కిష్టాపూర్ రవి, బల్లెబోయిన మహేష్ యాదవ్, గెంట్యాల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై విష ప్రచారం చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

సీఐకి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల వినతి



నవతెలంగాణ-నర్సాపూర్

రాహుల్ గాంధీపై సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీఐ జాన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో రాహుల్ గాంధీపై లేని పోనీ అసత్య ప్రచారాలు చేస్తూ రాహుల్ గాంధీ పరువు ప్రతిష్టలకు భంగం కల్పిస్తున్నారన్నారు. వెంటనే రాహుల్ గాంధీపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సీఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మల్లేశం, సురేష్, చక్రవర్తి, మహేష్, రాజు, రమేష్ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణ, సుధాకర్ తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు

- మెదక్ ఎస్పీ బాలస్వామి

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయని అలా ట్రాక్టర్‌లను కేజ్ వీల్స్‌తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా యస్‌పీ బి బాలస్వామి అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణంకోసం రోడ్లను ఏర్పాటు చేసిందన్నారు. కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయన్నారు. ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్‌తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజి అయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలన్నారు

పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్ఓ శ్రీరామ్ ప్రోగ్రాం అధికారి నవీన్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ వై రవికుమార్, ఆసుపత్రి సిబ్బంది పనితీరుపై శ్రీరామ్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతం పరిశుభ్రంగా ఉంచడంపై సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలోని ల్యాబ్, మందుల గది, ఇంజెక్షన్ గది, లేబర్ రూం, శస్త్ర చికిత్స గది, వార్డు పరిశుభ్రంగా ఉండడంపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 గ్రామ పంచాయితీలు ఉన్నాయని, జులై నెలలో అంటువ్యాధులు డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రతి గ్రామంలో ఆశా వర్కర్లు రోజు వారీగా ఇరవై ఇండ్లలో జ్వర సర్వే నిర్వహించాలని సూచించారు. జ్వరంతో బాధ పడుతున్న వారి వివరాలను ఏ.ఎన్.ఎం ద్వారా వైద్య అధికారికి తెలపాలన్నారు. ఒక వేళ డెంగీ ఉన్నట్లయితే రక్త నమూనాను టీ- హబ్ ల్యాబ్‌కు పంపడం జరుగుతుందని, చికిత్స అందించడం జరుగుతుందని వివరించారు. ఐదు కన్నా ఎక్కువ డెంగీ కేసులు నమోదు అయితే ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చికిత్స అందిస్తామన్నారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న నలుగురు ఎం.ఎల్. హెచ్.సి వైద్యులు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్ రవి కుమార్‌కు సూచించారు. నార్సింగి ఆరోగ్య కేంద్రంలో రెండు స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నందువల్ల త్వరలోనే భర్తీ చేస్తామన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా బ్రహ్మారావు



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిషత్ పాలక వర్గం పాలన గడువు గురువారం ముగిసింది. పరిపాలనా సౌలభ్యం కోసం మండలానికి ప్రత్యేక అధికారిగా మెదక్ జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావును నియమించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బ్రహ్మారావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారికి ఎంపిడిఓ చిన్నా రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, శేరిపల్లి కార్యదర్శి రాజు, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-వెల్దుర్తి









ప్రభుత్వ మొండి వైఖరి ఖండిస్తూ నిరుద్యోగులకు అండగా ఛలో కలెక్టరేట్ ముట్టడి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్, పటేల్, ఏబీవీపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, అక్షయ్ గౌడ్‌లను వెల్దుర్తి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడారు తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మొండి వైఖరి అవలంబిస్తుందన్నారు. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలన్నారు. అన్ని నియమకాల్లో మహిళ అభ్యర్థులను 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 46ను వెంటనే రద్దు చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేసే వరకు పోరాడుతూనే ఉంటుందన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

విద్యార్థి సంఘాలు ఇచ్చిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు చేయడం దారుణమని బీఆర్ఎస్, ఏబీవీపీ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిరుద్యోగులకు శాపంగా మారిందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ఉద్యోగ అభివృద్ధి కల్పిస్తామని చెప్పి మాట మార్చారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ తప్ప ఇప్పటివరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయకపోవడం శోచనీయమన్నారు. వెంటనే తెలంగాణలో మెగా డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాలు చేపడతామన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం డీఎస్సీని మూడు నెలలు వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ బీజేవైఎం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం నర్సాపూర్‌లో ముందస్తుగా బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. అరెస్టు అయిన వారిలో బీజేవైఎం నాయకులు ప్రేమ్ కుమార్, రాజేష్, రమేష్, బాలరాజు, వేణు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

బీజేవైఎం ప్రకటించిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనే తూప్రాన్ బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి తూప్రాన్ పోలీస్ స్టేషన్ తరలించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నీట్ పరీక్షలు రద్దు చేయాలని, గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలపై నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా చేపట్టిన బీజేవైఎం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని బీజేవైఎం నాయకులను ఉదయం పూటనే అరెస్టు చేసి పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ పట్టణ సోషల్ మీడియా, ఐటీ సెల్ కన్వీనర్ వినయ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కార్తీక్‌లను, తూప్రాన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్



విద్యార్థులు యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి సూచించారు. శుక్రవారం ప్రభుత్వ విద్యాసంస్థ ల్లో విద్యార్థులకు డ్రగ్స్ కౌన్సిలింగ్ ప్రోగ్రామ్ లో భాగంగా మనోహరాబాద్ మండల పరిధిలోని కూచారం గ్రామంలో ల కస్తుర్బా పాఠశాలలో విద్యార్థినీలకు, ఉపాధ్యాయ బృందానికి ఇరువురికి వేరు వేరుగా సమావేశ పరిచి అవగాహన కల్పించారు .డ్రగ్స్, గంజాయి వంటి మత్తు వ్యసనాల పై యువత, వారి తల్లి తండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కౌన్సిలింగ్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి, యువత డ్రగ్స్ కు అలవాటు కాకుండా, దానిని మనకు మనముగా నిలువరించడం ఎలాగో తగిన సూచనలు, మెలుకవలను వారికి వివరించారు. ఈ మధ్య యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, వారి కెరీర్ పై దృష్టి పెట్టాల్సిందని సూచించారు. పిల్లలు, ఉపాధ్యాయ బృందం నుండి మంచి రెస్పాన్స్ రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేకధికారిగా డాక్టర్ రాధాకిషన్



నవతెలంగాణ-కొల్చారం

మండల ప్రత్యే కధికారిగా డాక్టర్ రాధాకిషన్ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. అలాగే ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాధాకిషన్‌ను కార్యాలయ సిబ్బంది, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి నర్సింలు, ఎంఈఓ నీలకంఠం, ఏపీవో మహిపాల్ రెడ్డి, కాశీనాథ్, రాకేష్ గౌడ్, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

నీటి స్వచ్ఛతపై కేంద్ర బృందం పర్యటన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజక్ పల్లి, ఖాసీంపూర్ గ్రామాలలో శుక్రవారం నీటి స్వచ్ఛతపై కేంద్ర బృంద సభ్యులు పర్యటించారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా గ్రామాలలో ప్రజలకు సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీళ్లను కేంద్ర బృంద సభ్యులు ఇంటింటికి తిరుగుతూ నల్లాలను పరిశీలించారు. నీటి నాణ్యత తెలుసుకోవడానికి పీహెచ్ పరీక్షలు నిర్వహించారు. ఇట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, జలజీవన్ సూపర్ వైజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీను, జిల్లా ల్యాబ్ స్టాఫ్ సామయ్య, గ్రామ కార్యదర్శి గీతాంజలి, ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐని సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండల నూతనంగా ఎస్ఐగా సుభాష్‌గౌడ్ బదిలీపై రావడంతో మండలంలోని నాయకులు శాలువాలతో సన్మా నించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన కరుణాకర్‌రెడ్డి మెదక్‌కు వీఆర్‌గా వెళ్లగా నూతనంగా సుబాష్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌ల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పర్కిబండా మాజీ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు పాల అశోక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మనిషికి ప్రాణవాయువునిచ్చే మొక్కలను ప్రతి ఒక్కరు పెంచాలి

- బీజేపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్‌ముదిరాజ్

నవతెలంగాణ-మనోహరాబాద్



మనిషికి ప్రాణ వాయువునిచ్చే మొక్కలను ప్రతి ఒక్కరు నాటి వాటిని సంరక్షించాలని భారతీయ జనతాపార్టి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్‌ముదిరాజ్ సూచించారు. త్యాగశీలి డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి జయంతి పక్షోత్సవాలలో భాగంగా ఈ నెల 5, 6 తేదీలలో అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బీజేపి రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, మండల, పోలింగ్ బూత్ నాయకులు ప్రతి ఒక్కరు విధిగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని నాయకులు నత్తి మల్లేష్మఉదిరాజ్ సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని శ్రద్ధగా పెంచాలని సూచించారు. దాంతో మానవాళికి ప్రాణవాయువునిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని కాళ్ళాకల్‌లో పలు పండ్లు, వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరెందర్‌చారి, జిల్లా ఓబీసి మోర్చ ఉపాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణ, గ్రామ అధ్యక్షులు కొత్తూరు చిన్న మల్లేష్, బూత్ అధ్యక్షులు ఎల్ శేఖర్‌గౌడ్, బీజేవైఎం నాయకులు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.


సింగరేణికే నేరుగా బొగ్గు బ్లాక్‌లను కేటాయించాలి



నవతెలంగాణ-మెదక్ టౌన్

సింగరేణికే నేరుగా బొగ్గు బ్లాక్‌లను కేటా యించాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు బావుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.నరసమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులకు సీపీఎం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.నరసమ్మ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తలపెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను నేరుగా సింగరేణికే కేటాయించాలన్నారు. సింగరేణి సంస్థ బ్రిటిష్ కాలంలోనే హైదరాబాద్ రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థగా ఉందన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న సంస్థ సింగరేణి సంస్థ అని అన్నారు. సింగరేణి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో ప్రతి సంవత్సరం సుమారు రూ.8 వేలు చెల్లిస్తుందన్నారు. బీజేపీ పాలించిన పది సంవత్సరాలలో రూ.49 వేల కోట్లకు పైగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లించిందన్నారు. ఇలాంటి సంస్థను కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ చేయాలని చూస్తున్నారన్నారు. మైన్స్ మినరల్ యాక్ట్‌లోని సెక్షన్ 17 ఏ ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు బొగ్గు బ్లాక్‌ను కేటాయించాలన్నారు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థను కూడా వేలంలో పాల్గొనాలని చెబుతుందన్నారు. సింగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, వేలాన్ని వెంటనే ఆపాలన్నారు. లేకపోతే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బస్వరాజు, కొరింకల మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు లచ్చ గౌడ్, శౌకత్, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఏసీఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మనోహరాబాద్

ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మనోహరాబాద్, తూప్రాన్ మండలాల్లో నాయకులు పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకున్నారు. మనోహరాబాద్ మండలంలోని దండుపల్లిలోని తన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్లు పెద్ద ఎత్తున చేరుకుని శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తూప్రాన్‌లోని పీఏసీఎస్ సొసైటీ కార్యలయం వద్ద సొసైటీ అధికారులు, డీసీసీబి బ్యాంక్ మేనేజర్, సిబ్బందితో పాటు నాయకులు పెత్త ఎత్తున బారీ కేకును కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక:రెడ్డి, డైరెక్టర్‌లు జీవీద్‌పాషా, నాయకులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, కాశిరెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్

నవతెలంగాణ-మనోహరాబాద్



నిరుద్యోగ సమస్యపై బీజేపి ఇచ్చిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయాలనే లక్ష్యంతో ముందస్తుగా నాయకులను పోలీసులు అదుపుతోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనమిది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హమీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంతో పాటు నిరుద్యోగులకు వెంటనే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, మండల పార్టీ అధ్యక్షులు కమ్మరి నరెందర్‌చారి, అజయ్, శ్రీకాంత్, శ్రీశైలంయాదవ్, లక్ష్మన్‌సింగ్ ఠాకూర్, వెంకట్‌గౌడ్, కొత్తూరి మల్లేష్‌ముదిరాజ్, నాగరాజ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-నంగునూరు



నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఓయూ జేఏసీ పిలుపు మేరకు శుక్రవారం నంగునూరు మండలానికి చెందిన బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్వీ మండల కోఆర్డినేటర్ తప్పెట పర్శరాములు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, నాయకులు చింటూ గౌడ్, ఇమ్రాన్ తదితరులను శుక్రవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకొన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్‌లు పోలీస్ స్టేషన్ సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముందస్తుగా అరెస్టులు చేసి నిర్భందించడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనమని ఆరోపించారు. నిరుద్యోగుల పక్షాన నిలబడి సాదించే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటామని తెలియజేశారు.

ఊరూరా వన మహోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మానవుని మనుగడ చెట్లతోనే ముడిపడి ఉంటుందని మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్ లో ఎంపీడీవో అఫ్జలుద్దీన్, మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, చేబర్తిలో పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, మాజీ సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరిలు వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉపాది హామీ కూలీలతో కలసి మొక్కలు నాటారు .అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఎంపీఎం బ్రహ్మచారి, పంచాయతీ కార్యదర్శి మౌన, నాయకులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి, బబ్బూరి సతీష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అంగన్‌వాడి టీచర్లు, సీఏలు, అశావర్కులు, మహిళా సంఘాల సభ్యులు , తదితరులున్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం



- ఈ నెలలో 2 డెంగ్యూ కేసులు నమోదు
- ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులు రావడం సహజం. కానీ వాటి నిర్మూలనకు ప్రభుత్వం ముందస్తుగా చర్యలు చేపడితే వాటిని నివారించడం కూడా సాధ్యమే. వర్షాకాలంలో వర్షపు నీరు నిలువ ఎక్కువ ప్రాంతాలలో ఉండటం మూలంగా దోమల పెరుగుదల ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. దీంతో డెంగ్యూ మలేరియా వ్యాధులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంటుంది. జిల్లాలో జూన్ నెలలో తిగుల్, దుంపలపల్లిలో రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. అనేక మందికి వైరల్ ఫీవర్ ఇతర జ్వరాలు కూడా ఎక్కువగానే వ్యాపిస్తున్నాయి. వీటన్నింటికీ మూలం పారిశుధ్య నిర్వహణ లోపం, దోమల పెరుగుదల. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పారిశుద్ధ్య నిర్వహణ అంతగా జరగడం లేదని తెలుస్తుంది. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. జిల్లాలో హుస్నాబాద్, చేర్యాల, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక మున్సిపల్ కేంద్రాలు ఉన్నాయి. ఈ మున్సిపాలిటీలో కూడా దోమల నివారణకు ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. ప్రభుత్వం దోమల నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

జనవరి నుంచి జూలై వరకు 8 డెంగ్యూ కేసులు నమోదు



ఈ ఏడాది జనవరి నుంచి జూలై వరకు జిల్లా వ్యాప్తంగా 8 డెంగ్యూ కేసులు, ఒక మలేరియా కేసు నమోదు అయినట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు. దోమల నివారణ చర్యలు చేపట్టక మూలంగానే ఈ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. జిల్లాలో 8 డెంగ్యూ కేసులలో జగదేవ్‌పూర్ పీహెచ్‌సీ పరిధిలో తీగుల్‌లో ఒక కేసు, మద్దూర్ పీహెచ్‌సీ పరిధిలో ఒక కేసు, భూంపల్లిలో ఒక కేసు, తిమ్మాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని దుంపలపల్లి గ్రామంలో ఒక కేసు, దుబ్బాకలో ఒక కేసు, తిమ్మాపూర్ లో ఒక కేసు, రాయపోల్ లో ఒక కేసు, అక్కన్నపేటలో ఒక కేసు నమోదయింది. తిమ్మాపూర్ పీహెచ్‌సీ హై రిస్క్ పరిధిగా వైద్యశాఖ అధికారులు గుర్తించి, డెంగ్యూ వచ్చిన గ్రామాలలో పిచికారి చేయిస్తున్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్‌ను వేస్తున్నారు. సిద్దిపేట నాసరపుర పీహెచ్‌సీ పరిధిలో ఖాదర్‌పూర్‌లో ఒక మలేరియా కేసు నమోదు అయింది.

గత ఏడాది 62 డెంగ్యూ కేసులో నమోదు

గత ఏడాది జిల్లావ్యాప్తంగా 62 డెంగ్యూ కేసులో నమోదు కాగా, రాష్ట్రంలో టాప్ టెన్‌లో సిద్దిపేట జిల్లా నిలిచింది. మలేరియా వ్యాధి నమోదు కాలేదు. ఈ ఏడాది కేసుల నమోదు తగ్గించాలని 62 డెంగ్యూ కేసులో ఏ ప్రాంతాలలో నమోదు అయ్యాయో ఆ ప్రాంతాలను హై రిస్క్ కేంద్రాలుగా గుర్తించి, వైద్యశాఖ అధికారులు వారి శాఖ పరంగా ఆ ప్రాంతాలలో దోమల నివారణకు ముందస్తుగా పిచికారి చేయించారు. గత సంవత్సరం సిద్దిపేట అంబేద్కర్ నగర్ పీహెచ్‌సీ పరిధిలో 12 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. నాసరపుర, సిరిగిరిపల్లి కేంద్రాలలో ఐదు చొప్పున డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. జిల్లావ్యాప్తంగా 37 పీహెచ్ సీ సెంటర్లలో, 8 బస్తీ దావఖాన, 5 తెలంగాణ వైద్య విధాన పరిషత్ కేంద్రాలలో, ఒకటి డీఎంఈ ఆధ్వర్యంలోని కేంద్రాలలో మలేరియా, డెంగ్యూకు సంబంధించిన టెస్టులను వైద్య శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం

శ్రీదేవి, సీజనల్ వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి.

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు రాకుండా ఉంటాయి. డెంగ్యూ, మలేరియా వచ్చిన ప్రాంతాలను గుర్తించి వైద్యశాఖ ఆధ్వర్యంలో పిచికారి చేయించాం. రాపిడి యాక్షన్ టీమ్లను ఏర్పాటు చేశాం. ఆయిల్ బాల్స్‌ను నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో వేస్తున్నాం. ప్రజలకు ఎలాంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకొని, వైద్యులు ఇచ్చిన సూచనలను, మందులను వాడాలి.

మానవాలికి చెట్లు ఎంతో ముఖ్యం

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ -గజ్వేల్



మానవాళికి చెట్లు ఎంతో ఉపయోగపడతాయని గత ప్రభుత్వం దీనికోసం ఎంతో కృషి చేసిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం వనం మహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించవలసిన అవసరం ఉందన్నారు. చెట్లు ప్రగతికి మెట్లు అని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అప్పటి ప్రభుత్వం కేసీఆర్ సూచించిన విధంగా లక్ష 16 వేల మొక్కలను నాటినట్టు గుర్తు చేశారు. ఇప్పుడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఎక్కడ చూసిన వనముగా మారిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ కార్యక్రమాన్ని కొనసాగించడంతో భవిష్యత్ తరాలకు వన మహోత్సవం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఇంటిలో పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటుకోవాలన్నారు. వాటిని పెంచి పోషిస్తే ఇంటి అలంకరణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ గోల్కొండ నర్సయ్య, స్థానిక కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మీ దుర్గ ప్రసాద్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, బొగ్గుల చందు,మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ- జగదేవ్‌పూర్



తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చినా హామీలు నేరవేర్చకుండా మొండి వైఖరిని నిరసిస్తూ బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం ఛలో కలెక్టరేట్ ముట్టడి ఉండడంతో జగదేవ్‌పూర్ బీజేవైఎం నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. ప్రజల పక్షాన బీజేపీ పార్టీ ఎప్పుడు నిలుస్తుందని నాయకులన్నారు. ముందస్తు అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అరెస్ట్ అయిన వారిలలో బీజేవైఎం మండల అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోపి, వైస్ ప్రెసిడెంట్, కిషన్, రాజేష్ కుమార్, తిగుల్ బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవం ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వన మహోత్సవం ప్రారంభమైంది.శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, పెరుక బండ గ్రామంలో ఎంపీఓ విష్ణు వర్ధన్, ఏపీఎం నర్సయ్య పంచాయితీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో మొక్కలు నాటారు. ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఏపీడీ శివాజీ, ఎంపీడీవో గణేష్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏపీడీ శివాజీ, ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. మిరుదొడ్డి మండలంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. నాటిన మొక్కలను విద్యార్థులు సంరక్షించాలని సూచించారు. అహ్లాదకరమైన వాతావరణానికి చెట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భారతి దేవి, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ సిబ్బంది సుభాష్ పంచాయతీ కార్యదర్శి పహీం పలువురు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం సరికాదు

- బీజేవైఎం మండల అధ్యక్షుడు సదానంద రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



నిరుద్యోగుల సమస్యలపై పోరాడుతున్న బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టు చేయడం సరైనది కాదని బీజేవైఎం మండల అధ్యక్షుడు సదానంద రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిరుద్యోగుల సమస్యల పైన కలెక్టరేట్ ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో పోలీసులు అక్రమ అరెస్టు చేయడంపై మండిపడ్డారు. బీజేవైఎం ఆధ్వర్యంలోలు కలెక్టరేట్ ముట్టడి చేస్తారనే ఉద్దేశంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విషయంలో సదానంద రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జాబ్ కాలండర్ విడుదల చేసి నిరుద్యోగుల సమస్య పైన దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. నిరుద్యోగుల సమస్యల పట్ల పోరాటం చేస్తుంటే అరెస్టులతో అడ్డుకోవాలనుకోవడం సిగ్గుచేటని హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, నవీన్ ఉన్నారు

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-నంగునూరు



మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నంగునూరు పల్లె ప్రకృతి వనంలో వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహెూత్సవ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.మునగ, జామ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, ఏపీఓ ప్రభాకర్ రావు, ఏపీఎం పంగ లింగం, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, సీఏలు, సీసీలు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-గజ్వేల్: ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క రేగొండ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, రూ.500 కే గ్యాస్ పంపిణీ కాంగ్రెస్‌కి సాధ్యమైందన్నారు. ప్రజా సంక్షేమానికి గజ్వేల్‌లో నర్సారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందన్నారు. నర్సారెడ్డి నాయకత్వంలో కార్యకర్తలు, నాయకులు పట్టుదలతో పని చేయాలని సూచించారు. రుణమాఫీతో కాంగ్రెస్‌కు మరింత మంచి పేరు వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతు భరోసా సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మోర్చా ప్రభాకర్ ఉన్నారు.

యువత జీవితాలతో ఆటలాడుతున్న సీఎం

- ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



యువత జీవితాలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటలాడుతున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే యువతకు 75శాతం ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మ బలికించారని విమర్శించారు. ఉద్యోగాలు యువతకు కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రతి జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం మర్చిపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్పోర్ట్స్ అకాడమీలను ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఎక్కడ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోతే తెలంగాణలో లక్షమంది యువతతో మరో ఉద్యమానికి శ్రీకారం చూడతామన్నారు. యువతీ యువకులు ధైర్యంగా ఉండి ప్రభుత్వం మెడలు వంచాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి స్కూటర్ ఇప్పిస్తామని యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పలేదా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యూత్ కమిషన్ ఏర్పాటు చేసి పది లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని యువతకు నమ్మించినట్టు ఆయన చెప్పారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మండల రైతు సమితి మాజీ అధ్యక్షులు మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మల్లేశం, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, బెండ మధు, గొడుగు స్వామి, పాల రమేష్ గౌడ్, అశోక్ రావు, చంద్రశేఖర్ గుప్తా, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-నంగునూరు



శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో శుక్రవారం నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దంత వైద్య శిబిరం విజయవంతమైంది.దంత వైద్యులు యల్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు తగు సూచనలు చేసి మెడిసిన్స్ అందజేశారు. చికిత్స అవసరమైన వారికి సిద్దిపేట శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ కు రావాలని కోరారు. ఈ సందర్భంగా దంత వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్యపరంగా ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒక్కసారైనా దంత వైద్యున్ని కలసి పరీక్ష చేయించుకోవడం వలన జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి ,నాగలక్ష్మీ, డెంటల్ హాస్పిటల్ వైద్యులు సాహితీ, సిబ్బంది సౌజన్య, చందు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు సర్కార్ మోసం

- బీజేపీ ఎస్టీ మండల అధ్యక్షుడు కూతాడి అశోక్



నవతెలంగాణ-ములుగు: మండల బీజేపీ ఎస్టీ అధ్యక్షుడు కుతాడి అశోక్ ఆవేదన... కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్‌లో ఇచ్చిన హామీ లను మరచిపోయింది. సీఎం పదేపదే ఢిల్లీకి ఎందుకు పోతున్నాడు తెలంగాణ నిరుద్యోగులను ఎందుకు పట్టించుకోవడం లేదు హామీలను అమలు చేయని ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకొద్దు 25వేల మెగా డీఎస్సీ ప్రకటించాలి . ఈనెల18వ తేది నుంచి జరిగే ఎగ్జామ్ తేదీలను మూడు నెలలు పొడిగించాలి. . గ్రూప్ 1 పోస్టుల్లో 1:100 అభ్యర్థులను ఎంపిక చెయ్యాలి. గ్రూప్ 2 పోస్టులు పెంచాలి. ఒకవేళ పెంచని యెడల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఏ విధమైన గతి పట్టిందో అదే గతి నీకు పడుతది అని ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువకుల తరపున నేను డిమాండ్ చేస్తున్నా. ఈ డిమాండ్ నెరవేర్చని యెడల ఓ నిరుద్యోగి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని కాంగ్రెస్ పార్టీకి హెచ్చరిస్తున్నాను.రాబోయే స్థానిక ఎలక్షన్లలో ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ నెంబర్ కూడా గెలవకుండా నిరుద్యోగులమే బీజేపీ తరఫున నిలబడి అన్ని జిల్లాలలో నామినేషన్ వేసి గెలిచి తీరుతామని హెచ్చరిస్తున్నాం నిరుద్యోగ ఎస్టీ అభ్యర్థుల తరపున నేను డిమాండ్ చేస్తున్నాను.

రామరాజుకు ఘన సన్మానం

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



భద్రాచలం దేవస్థానం అపర రామదాసుగా కీర్తించిన రామకోటి రామరాజకు ఆధ్యాత్మిక సేవా రంగంలో భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి శుక్రవారం రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపర రామదాసుగా పేరు ప్రఖ్యాతలు గాంచిన రామకోటి రామరాజు తన జీవితాన్ని రామునికే అంకితమిచ్చిన మహా భక్తుడన్నారు. రామ నామాన్ని గత పాతికేండ్ల నుంచి లక్షల మంది భక్తులతో రామకోటి వ్రాయించడం రామకోటి రామరాజుకే సాధ్యమైదన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం దక్కడం మనకే కాదు తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. మరెన్నో అంతర్జాతీయ పురస్కారాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రహీమ్, బొగ్గుల చందు, దుంబాల లక్ష్మీ కిషన్ రెడ్డి, పంబాల అర్చన శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లలు వేయడం ఉన్నట్టా... లేనట్టా... ?

- టెండర్ల పిలుపు ఇంకా జరగలే
- గతంలో 1715 జలాశయాలలో చేప పిల్లలు పెంపకం

నవతెలంగాణ-సిద్దిపేట



బెస్తవారు, ముదిరాజులు, చేపలు అమ్ముకొని బ్రతికేవారు చెరువులో ప్రభుత్వం వేసే చేప పిల్లల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గత ఏడాది 1715 చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లలను ప్రభుత్వం వేసింది. కానీ ఈ ఏడాది ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, ఈసారి చేప పిల్లలను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందా లేదా అనే అనుమానాలు వస్తున్నట్టు చేపల పై ఆధారపడి బతికేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటా మే, జూన్ నెలలో చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం టెండర్లను పిలిపించేది. రెండు, మూడు దఫాలుగా టెండర్ వేసిన వారితో ప్రభుత్వం, అధికారులు చర్చలు జరిపి, చేపలు పంపడానికి వారి వద్ద సీడ్ ఉందో లేదో చూసి, వారికి అనుమతులు ఇచ్చేది. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో చేప పిల్లల పంపిణీ జరిగేది. కానీ ఈ ఏడాది జూలై నెల వచ్చినప్పటికీ చేప పిల్లల పంపిణీకి టెండర్లు పిలవకపోవడంతో అనుమానాలు వస్తున్నాయి.

జిల్లా జలాశయాలు

జిల్లాలో చేపల పెంపకానికి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు సుమారు 2వేల వరకు ఉన్నాయి. కానీ గత ఏడాది 1715 జలాశయాలకు చేపలను ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేసింది. 1468 కుంటలు, చిన్న చెరువులు ఉండగా, 247 పెద్ద చెరువులు, రిజర్వాయర్లు ఉన్నాయి. 1468 జలాశయాలకు 1,78,70,943 చేప పిల్లలు అవసరం కాగా, 247 జలాశయాలకు 2,63,84,392 చేప పిల్లలు అవసరం. జిల్లా వ్యాప్తంగా 1715 జలాశయాలకు 4,42,55,335 చేప పిల్లలు అవసరం కానున్నాయి. వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నది.

ఈ సంవత్సరం ఎప్పుడు..?

ప్రభుత్వం ప్రతి ఏటా మే, జూన్ నెలలో టెండర్లు పిలిచి ఆగస్టు, సెప్టెంబర్ నెలలో చేప పిల్లలను పంపిణీ చేస్తుంది. కానీ ఈ ఏడాది జూలై నెల వచ్చినప్పటికీ ప్రభుత్వం టెండర్లు పిలవకపోవడంతో చేప పిల్లల పంపిణీ జరుగుతుందా లేదా అని అనుమానాలు మత్స్యకారుల్లో నెలకొన్నాయి. ప్రభుత్వం వీటిపై స్పందించాలని మత్స్యకారులు కోరుకుంటున్నారు.

చట్టాన్ని అమలు చేసి దాడులను అరికట్టాలి

- డీబీఎఫ్ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ రాష్ట్రంలో దళితులపై నిరంతరం జరుగుతున్న దాడులను ఆరికట్టెందుకు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రంకు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్ విన్నవించారు. అనంతరం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీ.శంకర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం అమలు పై నిర్వహించిన బహిరంగ విచారణలో పాల్గొన్న జాతీయ కమిషన్ సభ్యులు రామచంద్రంకు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్ వినతిపత్రం సమర్పించినట్టు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి రోజు ఎక్కడోక్క చోట దళితులపై దాడులు నిత్యకృత్యంగా కొనసాగుతున్నాయన్నారు. దాడులను ఆరికట్టి నిందితులపై చర్యలు తీసుకొవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చెయడం లేదన్నారు. చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదైన ఏడు రోజులలో బాధితులకు అందాల్సిన తక్షణ సహాయం అందించడం లేదని. ఫస్ట్‌ఫేజ్ నష్టపరిహారం కొసమే సంవత్సరంకు పైగా ఎదురుచూడల్సి వస్తుందన్నారు. చార్జిషీట్ వేసిన తర్వాత పూర్తిగా చెల్లించాల్సిన నష్టపరిహారం కోసం కేసు పూర్తైన అందించకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షత ఏర్పాటు చేయాల్సిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలలకొక్కసారి సమీక్ష చేసి దళితులపై దాడులను ఆరికట్టాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర స్థాయి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీని ఎర్పాటు చేయాలి. కమిటీలో ఎస్సీ సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలన్నారు. అన్ని జిల్లాలలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రతి మూడు నెలకొక్కసారి కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించాల్సిన సమీక్ష సమావేశాలు ఏడాదైన నిర్వహించడం లేదన్నారు. 41 సీఆర్పీ పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వడాన్ని నిలిపివేసి ఎస్సీ,ఎస్టీల ప్రత్యేక రక్షణ చట్టం స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.దాడులకు గురైన బాధితులకు తక్షణ సహాయం, నష్టపరిహారం, పునరావాసం కల్పించడంలో జరుగుతున్న జాప్యాన్ని అరికట్టాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బాధితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.బాధితులకు న్యాయ సహకారం అందించాలన్నారు.నిందితులకు శిక్షలు పడటంలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని విడనాడలన్నారు.ప్రతి జిల్లాకు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దళితుల పై దాడులు జరిగే ప్రాంతాలను(ప్రొన్ ఏరియా) ప్రకటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి నెల చివరన పౌరహక్కుల దినోత్సవాన్ని సక్రమంగా జరపాలి.తహసీల్దార్, ఎస్.ఐ తప్పకుండా పాల్గొనే విధంగా చర్యలు తీసుకొవాలి.కొన్ని సంఘటనలో బాధితులకు జరుగుతున్న కేసుల విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇసుక వేలం పాట

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్:

సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి అట్టి ఇసుకను అర్బన్ తాహసీల్దార్ కార్యాలయంలో పోయడం జరిగిందని, ఇసుకకు సంబంధించి ఈ నెల 9వ తేదీన బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని అర్బన్ ఎమ్మార్వో సలీం శుక్రవారం తెలిపారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనాలనుకునేవారు మంగళవారం ఉదయం 11 గంటల వరకు అర్బన్ తహసీల్దార్ కార్యాలయం చేరుకొని 50 శాతం రుసుము చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. మిగతా మొత్తాన్ని ఇసుక తరలించే సమయంలో చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఇసుక వేలంపాట నిర్వహించగా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేస్తామని ఎమ్మార్వో తెలిపారు.

ప్రతి గ్రామం ఒక వనంగా మారాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ప్రతి గ్రామం ఒక వనంగా మారాలని గత ప్రభుత్వంలో కేసీఆర్ సూచించిన విధంగానే గత పదేండ్లుగా ప్రతి గ్రామాన్ని వనంగా మార్చినట్టు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో ఫారెస్ట్ అధికారులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పిలుపు మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెప్పారు. ప్రతి గ్రామం వనంగా మారినప్పుడే పుష్కలంగా వర్షాలు కురుస్తాయన్నారు. అదే ఉద్దేశంతో గత ప్రభుత్వంలో కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇచ్చి ఫారెస్ట్‌లో మొక్కలు నాటించి గ్రామాల్లో హరిత హారం కార్యక్రమంలో చేపట్టి మొక్కలు నాటడంతో ప్రతి గ్రామం ఇప్పుడు వనంగా కనిపిస్తుందన్నారు. ప్రతి ఇంటి వద్ద రెండు మూడు మొక్కలు నాటుకోవాలని, అదేవిధంగా కోతుల నివారణకు వాటి ఆకలి తీర్చేందుకు కూడా గ్రామం సమీపంలో కొన్ని మొక్కలు నాటాలన్నారు. ప్రత్యేక అధికారులు, మాజీ సర్పంచులు సహకారం అందించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం గ్రామం తాజా మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దూరు మల్లారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కిరణ్, ఎంపీడీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో పరిశుభ్రత చర్యలు

- **మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య**



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో పరిశుభ్రత చర్యలు చేపడుతున్నట్టు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని రెండు,17వార్డుల్లో శుభ్రంగా చేసినట్టు ఆయన చెప్పారు. సర్కార్ తుమ్మలు తొలగించినట్టు ఆయన అన్నారు. ఇదే స్థాయిలో అన్ని వార్డుల్లో పరిశుభ్రత చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న సర్కారు తుమ్మలను తొలగింపుతో ప్రజలకు ఇబ్బందులు దూరమవుతాయన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అంతేకాకుండా మురికి కాలువలో నీరును నిల్వ చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని, దోమల నివారణకు పిచికారి చేస్తున్నామని ఆయన చెప్పారు. తమ ఇండ్లలో నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం



నవ తెలంగాణ- కొండపాక

మండల పరిధిలోని మంగోల్ గ్రామంలో అదితి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 200మందికి పైగా గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా, మాజీ సర్పంచ్ పుల్లోజ్ కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ దొమ్మట కల్పన కనకరాజు మాట్లాడుతూ అదితి హాస్పటల్ వారు మారుమూల గ్రామమైన మంగోల్ గ్రామానికి ప్రజ్ఞాపూర్ నుంచి వచ్చి పేద ప్రజలకి ఉచితంగా వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శరత్ చంద్రారెడ్డి , యోగి క్రిటికల్ కేర్, రాజు , పి. నాగరాజు బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్, డీ కళ్యాణ్ మార్కెటింగ్ మేనేజర్, యం. సాయి తేజ పాల్గొన్నారు .

కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

- **సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు**



నవ తెలంగాణ మిరుదొడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి సంగారెడ్డి జిల్లాకు విచ్చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.విశారదన్ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్టు డీ.ఎస్.పీ జిల్లా ఉపాధ్యక్షుడు రాగట్ల చందు అన్నారు . ఈనెల 6వ తేదీన ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధినాయకులు డాక్టర్. విశారదన్ మహారాజ్ హాజరై స్థానిక ఎన్నికల మీద భవిష్యత్ ప్రణాళిక గురించి దిశా నిర్దేశం చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు విద్యావంతులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అందరూ విజయవంతం చేయాలని కోరారు

33 వేల మొక్కలు నాటడమే లక్ష్యం

- **మున్సిపల్ చైర్ పర్సన్**



నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ పరిధిలో 33 వేల మొక్కల్ని నాటడమే లక్ష్యమని చైర్ పర్సన్ వనిత భూమిరెడ్డి తెలిపారు.విద్యుత్ తీగల కింద ఏపుగా పెరిగే చెట్లను కాకుండా ఓ ప్రణాళిక బద్ధంగా మధ్యమస్థాయిలో పెరిగే మొక్కల్ని నాటి వాటిని సంరక్షించే బాధ్యత వహిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 75 వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14వ వార్డు మాలకుంటలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్‌తో కలిసి చైర్ పర్సన్ వనిత భూమరెడ్డి మొక్కల్ని నాటి నీరును పోశారు.అనంతరం మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం గత కేసీఆర్ ప్రభుత్వ హయాం నుంచి ఓ పండుగలా నిర్వహించడం జరుగుతుందన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రధాన రహదారుల ప్రక్కన, డివైడర్ల మధ్యలో, అవెన్యూ ప్లాంటేషన్, ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటుతామన్నారు. ప్రతి ఇంటికి రెండేసి చొప్పున పూలు, పండ్ల మొక్కల్ని త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు.ప్రతి ఒక్కరు మొక్కల్ని నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా సీఈవో రేణుక, ఆర్పీలు, ఓపీలు, బీఆర్ఎస్ నాయకులు లొంక లచ్చయ్య మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు శుభాకాంక్షలు



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ ఉపాధ్యాయుని నుంచి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వరకు ఎదిగిన సిద్దిపేట జిల్లా వాస్తవ్యులు, జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన ఈ వీ. నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసీ సన్మానించినట్లు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శశిధర్ శర్మ తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తంరెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు పూల రవీందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వన మహోత్సవం ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని మద్దూరు, దూల్మిట్ట ,మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి రాధిక, ముఖ్యఅతిథిగా హాజరై వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా జాలపల్లి గ్రామంలో మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మాధవ్ జాదవ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి ఎంపీటీసీకి సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ పదవి కాలం ముగియడంతో ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఉప సర్పంచ్ కనకయ్యల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఎంపీటీసీని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విద్యావికాసరెడ్డి, వెంకట్ రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, వెంకటయ్య, గీసుమల్లేశం, కొమురయ్య శ్రీశైలం, దాసు, నరేందర్, ఆశావర్కర్ ,మహిళల సంఘాల సభ్యులు,తదితరులున్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గో సేవ



నవ తెలంగాణ - సిద్దిపేట

వాసవి క్లబ్ సిద్దిపేట ఆధ్వర్యంలో చందా రమేష్ పుట్టినరోజు సందర్భంగా వైశ్య భవన్ గోశాలలో గో సేవ నిర్వహించినట్టు క్లబ్ అధ్యక్షులు చకిలం రవి తెలిపారు. శుక్రవారం రవి మాట్లాడుతూ గోవులకు పచ్చటి గడ్డి, కూరగాయలను పెట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ నిరుపేదలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఇల్లెందుల నాగేందర్, పీఆర్వో దుర్గయ్య, మంజుల, నవీన, చైతన్య, వాసవి సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళలకు చీరల పంపిణీ



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో శుక్రవారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. స్వయంభు రాజరాజేశ్వర స్వామిని స్థాపించి 18 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భముగా 25 మంది పేద వృద్ధ మహిళలకు ట్రస్టు నిర్వాహకులు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) మాజీ సర్పంచ్ వడ్లూరి సులోచన, పురోహితులు పరశురాములు, యాదగిరి స్వామి, మాజీ వార్డు సభ్యులు శ్యాంసుందర్ గౌడ్, పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత



నవతెలంగాణ-చేర్యాల

పర్యావరణ రక్షణ అందరి బాధ్యత అని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప అన్నారు. వనమాహోత్సవ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని కుడి చెరువు వద్ద మొక్కలు నాటారు.అనంతరం స్వరూప మాట్లాడుతూ భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ నర్సయ్య కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీష్, ఆడెపు నరేందర్, మేనేజర్ ప్రభాకర్, కోఆప్షన్ ఆరోగ్యరెడ్డి, ఏఇ శ్రీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని మృతికి సంతాపం

నవ తెలంగాణ - సిద్దిపేట: దూల్మిట్ట మండలం ప్రభుత్వ డీఎస్‌టీ ఉన్నత పాఠశాల కూటిగలు తండా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినందుకు సంతాపం తెలియజేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ వారి ఆకస్మిక మరణం పట్ల జిల్లా విద్యాశాఖ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- **సీఐటీయూ ఆధ్వర్యంలో సమీకృత మండల కార్యాలయం ముట్టడి**

నవ తెలంగాణ- కొండపాక

గ్రామపంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ సమీకృత మండల కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం తహశీల్దార్ దిలీప్ కుమార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్యలు మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీలలో మూడు నెలల నుంచి 9 నెలల వరకు కార్మికులకు జీతాలు బకాయి పడ్డాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు వాటితో పాటు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరచాలని కనీస వేతనము రూ 26000 ఇవ్వాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్మికులందరికీ ఇన్సూరెన్స్ చేయించాలని కోరారు. కార్మికులకు రావలసిన సబ్బులు నూనెలు చెప్పులు దుస్తులు ఇతర కార్మికుల పనిముట్లు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా పనులు బందు పెట్టి నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. తహశీల్దార్ కార్మికుల వద్దకు వచ్చి మీ సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎంపీడీవో గ్రామ కార్యదర్శులతో పరిపాలన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కరిస్తామని మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ముట్టడి కార్యక్రమాన్ని విరమించినట్లు తెలిపారు ఈ ముట్టడి కార్యక్రమానికి రైతు సంఘం మండల కార్యదర్శి ముదోజు కనకాచారి మద్దతు తెలిపారు. కొండపాక, కుకునూరు పల్లి మండలాల అధ్యక్ష కార్యదర్శులు జాలిగామా ప్రభాకర్, భోగి సాయికుమార్, ఏలేశ్వరం రవీందర్, నాయకులు పల్లె శ్రీనివాస్ గొడుగు నారాయణ, దున్న మల్లవ్వ పిల్లి లచ్చవ్వచ నేరటి కలవ కనకవ్వచ ముత్తయ్యచ కొమ్ము నర్సింలు ఆ మూర్తి ఎల్లయ్య నవీను



రెండు మండలాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

నియోజకవర్గం అభివృద్ధిపై కలెక్టర్లతో మంత్రి సమీక్ష

- **హుస్నాబాద్ పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు**

-హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు కేంద్రాలను పర్యటకంగా అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో నియోజకవర్గం అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంతోపాటు వివిధ ప్రాంతాలను పర్యటకంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే గౌరవెల్లి దేవాదుల ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా రైతాంగానికి సాగునీటి అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఆర్అండ్‌బీ పంచాయతీరాజ్ శాఖల ద్వారా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనలు మేరకు నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు.

- **ల్యాండ్ బ్యాంకింగ్ ప్రాజెక్టుల భూ సేకరణ సత్వరమే పూర్తి చేస్తాం**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో ప్రభుత్వ భూముల వివరాలు సేకరించి ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సర్వాయిపేట, రాయికల్ జలపాతం టూరిజం స్పాట్ గా మార్చేందుకు డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ తయారు చేస్తామని తెలిపారు. రైతు వేదికల ద్వారా రైతుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు శివశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.



- **ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు**

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు పెండింగ్ పనులను సత్వరమే పూర్తయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆర్అండ్‌బీ పంచాయతీరాజ్ రోడ్లకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను తయారు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల వివరాలతో ల్యాండ్ బ్యాంకు తయారుచేసి భూములు కబ్జా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.

సిద్దిపేటలో గమ్మత్తు రాజకీయం

- **వనమహోత్సవానికి హాజరుకాని మున్సిపల్ చైర్ పర్సన్**
- **కమిషనర్ మమ్ములను ఆహ్వానించలే : కొంతమంది కౌన్సిలర్లు**
- **నేనే స్వయంగా ఫోన్ చేశా : కమిషనర్**



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పరిధిలో వేములవాడ రోడ్డులో పెద్దమ్మ గుడి వద్ద మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పెద్దమ్మ గుడి నుంచి ఇమాంబాద్ శివారు వరకు మొక్కలు నాటడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. కానీ హరితహారం పథకాన్ని రాష్ట్రంలో తీసుకువచ్చింది. మాజీ సీఎం కేసీఆర్ అలాంటి పథకం ప్రారంభమైన సిద్దిపేటలో మొదటిసారి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల వన మహోత్సవంలో పాల్గొనలేదు. ఆమెతోపాటు కొంతమంది కౌన్సిలర్లు కూడా కార్యక్రమంలో పాల్గొనలేదు. కాంగ్రెస్ లో చేరిన కౌన్సి లర్లు, కొంతమంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ విషయమై కౌన్సిలర్లను ఎందుకు పాల్గొనలేదని నవతెలంగాణ ఆరా తీయగా, తమకు మున్సిపల్ కమిషనర్ ఫోన్ చేసి సమాచారం ఇవ్వలేదని, కనీసం కార్యక్రమం ఉన్నట్టు పేపర్ ద్వారా సమాచారం పంపలేదని, మేనేజర్ ఫోన్ చేశాడని, అందుకే తాము వెళ్లలేదని కొంతమంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు తెలిపారు. ఇదే విషయాన్ని నవ తెలంగాణ మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్ ద్వారా అడుగగా, తమకు గురువారం సాయంత్రం వన మహోత్సవ కార్యక్రమం ఉందని పై అధికారుల నుంచి సమాచారం వచ్చిందని, వెంటనే ఎమ్మెల్యే పీఏకు, మున్సిపల్ చైర్ పర్సన్‌కు, వైస్ చైర్మన్‌కు తానే స్వయంగా ఫోన్ చేసి సమాచారం ఇచ్చానని, శుక్రవారం ఉదయం కూడా మరోసారి ఫోన్ చేశానని, కౌన్సిలర్లకు మేనేజర్, మున్సిపల్ అధికారులతో ఫోన్‌ల ద్వారా సమాచారం ఇచ్చామని తెలిపారు. ఏది ఏమైనా సిద్దిపేటలో గత కొన్ని రోజుల నుంచి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్, కొంతమంది కౌన్సిలర్ల మధ్య విభేదాలు వచ్చాయని, ఈ పరిణామ ఎక్కడ వరకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే.

బదిలి కాదు సస్పెండ్ చేయాలి

- **సీఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, వేంటనే అరెస్టు చేయాలి**
- **డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



నవతెలంగాణ -గజ్వేల్

దళిత ఎస్.ఐ శ్రీరాములు శ్రీనును వెధించిన అశ్వారావుపేట సీ.ఐ జితేందర్ రెడ్డిని హైదరాబాద్‌కు అటాచ్ చేయడం కాదు, సీఐని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, వేంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గజ్వేల్‌లో సీఐని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గత ఐదు నెలలుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావు పేటలో దళిత ఎస్.ఐ శ్రీరాములు శ్రీను విధులు నిర్వహిస్తున్నారన్నారు. స్టేషను ఎస్.హెచ్ఓ అయిన జితేందర్ రెడ్డి అడుగడుగున ఎస్.ఐ పై కుల వివక్షతను ప్రదర్శించారని,ఆరుగురు కానిస్టేబుల్‌ను వసూలకు పెట్టుకొని ఎస్.ఐని నిలబెట్టి కానిస్టేబుల్‌లను కూర్చొపెట్టి అవమానపర్చాడన్నారు.అంతటితో ఆగకుండా తానే అవినీతి అక్రమాలు, వసూళ్ళకు పాల్పడుతూ ఎస్.ఐ పైననే తప్పుడు అవినితి ఆరోపణలు చేయిస్తూ పత్రిక ప్రకటనలు ఇప్పించాడన్నారు. మానసికంగా కులం పేరుతో అవమానపరుస్తూ నిరంతరం వేధింపులు చేస్తుండటంతో కొన్ని రోజులు సెలవుపై సైతం వెళ్లాడన్నారు. సీఐ వేధింపుల పై ఎస్ఐ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన సీ.ఐ జితెందర్‌రెడ్డి పై చర్యలు తీసుకోలేదన్నారు.దీంతో రెచ్చి పోయిన సీ.ఐ మరింత వెధింపులకు గురి చేశాడన్నారు. వేధింపులను తట్టుకోలేక తన స్వంత జిల్లా కేంద్రమైన మహబూబ్‌బాద్‌కు జూన్ 30వ తేదీన రాత్రి చేరుకొని మార్కెట్‌లో పురుగుల మందు తాగి ఎస్.ఐ శ్రీ రాములు శ్రీను ఆత్మహత్యయత్నం చేసుకున్నాడన్నారు. ప్రాణపాయ స్థితిలో ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడన్నారు.దళిత ఎస్.ఐ ఆత్మహత్యకు కారకుడైన సీ.ఐ జితేందర్ రెడ్డిని బదిలీ కాకుండా వెంటనే సస్పెండ్ చేసి, ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఎస్ఐకి మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందించాలి. పోలీస్ శాఖలో కుల వివక్ష పై అవగహన కల్పించి ఎస్సీ, ఎస్టీ పోలీస్ సిబ్బందిపై వేధింపులను అరికట్టెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్.ఐ ఆత్మ హత్యాయత్నంపై విచారణ జరపాలన్నారు.సీఐ జితేందర్ రెడ్డి గతంలో అవినీతి, దొంగ నోట్ల కేసులో సస్పెండ్ అయిన విషయాన్ని పరిగణలోకి తీసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు స్వామి, చంద్రం, నర్సింలు పాల్గొన్నారు.

త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



నవ తెలంగాణ కొండపాక

కుక్కునూరు పల్లి సెయింట్ ఆన్స్ హై స్కూల్‌కి చెందిన విశృత్ రెడ్డి పదవ తరగతిలో 10 జీపీఏ సాధించి త్రిబుల్‌ఐటీ లో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థితో పాటు తల్లిదండ్రులకి పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుక్కునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి రత్నాల లాంటి విద్యార్థులను అందించడంలో సెయింట్ ఆన్స్ హై స్కూల్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అని ఒక విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ కలిగిన విద్య విద్యార్థులు నేర్చుకునే విధంగా ఉండాలన్నారు .ఈ ఏడాది పదో తరగతిలో ఐదుగురికి 10 జీపీఏలు సాధించారు విశ్రుత్ రెడ్డి త్రిబుల్ ఐటీ సీటు కైవసం చేసుకోవడం అటు తల్లిదండ్రులకి ఇటు ఉపాధ్యాయులకు స్కూలుకి కూడా మంచి పేరును తెచ్చిపెడుతుందన్నారు. కరస్పాండెంట్ చంటి మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో చదువుకోలేని విద్యార్థులకు కూడా గ్రామీణ ప్రాంతాలలో విద్యాలయాలు నెలకొల్పి వారికి డాక్టర్ ఐఏఎస్, ఐపీఎస్ గ్రూప్ ఎగ్జామ్స్ కూడా ప్రిపేర్ అయ్యే విధంగా ఎడ్యుకేషన్ అందించగలుగుతున్నామని ఇప్పటివరకు ఊర్లో చదివిన విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్స్‌గా పంపించగలిగామని ప్రైవేటు పాఠశాలలకు త్రిబుల్ ఐటీ రాదు అని అపనమ్మకం నుంచి తల్లిదండ్రులకి నమ్మకం కలిగించాము అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సరోజినీ నాయుడు ఐఐటీ విద్యార్థి వారి తల్లిదండ్రులు ఆంజనేయులు సోఫియా వెంకట్ గౌడ్ అశోక్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

మురికి నీరు మూలంగా దోమల బీభత్సం

- **ప్రత్యేక అధికారుల పాలనలో పట్టించుకోని పారిశుద్ధ్యం**
- **ఖాజీపూర్, అల్వాల గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే**
- **డెంగ్యూ వస్తున్న పట్టించుకోని అధికారులు, వైద్య సిబ్బంది**





నవ తెలంగాణ - మిరుదొడ్డి

గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎక్కడికక్కడే పడుకేసింది. గ్రామాల్లో ఎక్కువగా మురికి నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండడం వలన గ్రామస్తులు రోగాల భారిన పడుతున్నారు. గ్రామాన్ని పట్టించుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్బర్‌పేట,భూంపల్లి మండలం ఖాజీపూర్, మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో పారిశుద్ధ్య పనులు పడకేయడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలుతుంది. గ్రామంలో ఇప్పటికే ఇద్దరికీ డెంగ్యూ వ్యాధి సోకడంతో పాటు మరికొందరికి తీవ్ర జ్వరాలు రావడం జరిగిందన్నారు. నెలలు గడిచినప్పటికీ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో మురికి కాలువలు కంపు కొడుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రత్యేక అధికారులు పాలనలో ఎక్కడ కూడా పారిశుద్ధ్య పనులు సక్రమంగా లేకపోవడం మూలంగా ఎక్కువగా ప్రజలు రోగాల భారిన పడుతున్నారు డెంగ్యూ వ్యాధి వచ్చిన అధికారులు వైద్యులు పట్టించుకోకపోవడం సరికాదని. గ్రామంలో వెంటనే హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

- **మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్**



నవ తెలంగాణ- రాయపోల్

గ్రామాలలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అడవుల విస్తీర్ణం పెరిగితేనే సకాలంలో సరిపడా వర్షాలు కురుస్తాయని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవో బాలయ్య అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వానకాలమైనప్పటికీ కూడా సరైన వర్షాలు కుడవడం లేదంటే అడవుల విస్తీర్ణం తక్కువ ఉన్నట్టు. అందుకోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా వనమహోత్సవం అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు మొక్కల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ విస్తృతంగా మొక్కలు నాటాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలందరూ మొక్కలు నాటి వాటిని పెంచేందుకు సహకరించాలన్నారు. మొక్కల ద్వారానే మనకు అవసరమైన ఆక్సిజన్ లభ్యం అవుతుందని, వాతావరణ కాలుష్యాన్ని మొక్కల ద్వారా నివారించవచ్చు అన్నారు. గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి పెంచాలని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. మొక్కలు అధికంగా నాటడం వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనారాయణ, ఏపీవో రాములు, ఏపీఎం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాధ, ఫీల్డ్ అసిస్టెంట్ బండ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

సురభిలో ఎటువంటి ఫుడ్ పాయిజన్ జరగలేదు

- **బయటి ఆహారం తీసుకోవడం వల్లనే అస్వస్థత**

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్:

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి మెడికల్ కళాశాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని వదంతులలో పూర్తి నిజం లేదని కళాశాల చైర్మన్ హరిందర్‌రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ కళాశాలలో నర్సింగు విభాగానికి చెందిన సుమారు పదిమంది నుంచి 15 మంది విద్యార్థులు గురువారం సాయంత్రం బయట నుంచి ఆహారం తీసుకుని తినడం వల్లనే అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. ఫుడ్ పాయిజన్ అయిందని చెప్తున్నా ఆహారాన్ని సుమారు 850 కి పైచిలుకు విద్యార్థులు తిన్నారని ఫుడ్ పాయిజన్ అయితే మేజర్‌గా విద్యార్థులు అస్వస్థతకు గురి కావాలి కానీ పదిమంది నుంచి 15 మంది విద్యార్థులు మాత్రమే అస్వస్థతకు గురవడం వెనుక బయట ఫుడ్ తీసుకోవడం మాత్రమే ఉందని ఆయన తెలిపారు. కావాలని కొంతమంది విద్యార్థులతో వదంతుల వీడియో రికార్డులు చేయించారని ఆయన తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని ఆహారం విషయంలో కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి లేదని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు అరుదైన శస్త్ర చికిత్సలు



నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో శుక్రవారం రెండు అరుదైన శస్త్ర చికిత్సలు జరిగాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని ఎనగుర్తికి చెందిన శర్వాణి ఎల్లయ్య గత 30 ఏండ్లుగా మల్టిపుల్ న్యూరో ఫైబ్రో మ్యాటోసిస్‌తో,దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన దేవలక్ష్మీ గత కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నారు.సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ నేతృత్వంలోని వైద్య బృందం శుక్రవారం వీరిరువురికి విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారు.ఎల్లయ్య కు 14 కిలోల మల్టిపుల్ న్యూరో ఫైబ్రో మాటోసిస్ కణతిని ,దేవలక్ష్మీకి 5 కిలోల ఓవారియన్ మాస్ కణితిని తొలగించారు.దుబ్బాక పరిసర ప్రాంతాల ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి రావాలని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వైద్యులు హేమరాజ్ సింగ్ కోరారు. వైద్య బృందం, ఆసుపత్రి సిబ్బంది పలువురున్నారు.

విద్యా శతకం పుస్తక ఆవిష్కరణ



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని జీడీఆర్ స్కూల్లో హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ రచించిన విద్యా శతకం పుస్తక ఆవిష్కరణ రాయారావు విశ్వేశ్వరరావు స్వర కల్పన చేసిన కైలాస గిరివాస పాట సీడీని గజ్వెల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుంచే విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, విద్యా శతకం పుస్తక ఆవిష్కరణ, కైలాస గిరివాస పాట సీడీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ రాయారావు విశ్వేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జీడీఆర్ స్కూల్ యజమాన్యం వారి ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని సన్మానించి, ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశపతి శ్రీనివాస్, శ్రీ రాయరావు విశ్వేశ్వరరావు, జీడీఆర్ స్కూల్ వ్యవస్థాపకులు వల్లపు విజయలక్ష్మి నరసింహారెడ్డి, పురోహితులు రాజశేఖర్ శర్మ, ప్రముఖ వాక్యత, చేతిరాత నిపుణులు ఏజాజ్ అహ్మద్, గాయని కుక్కర్ కుంట శర్వాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు

చెట్లే మనకు ప్రాణాధారం



నవ తెలంగాణ - సిద్దిపేట

చెట్లే మనిషి మనుగడకు మూలమని, చెట్లను పెంచడం మూలంగా వర్షాలు సమృద్ధిగా పడతా యని కౌన్సిలర్లు అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో కౌన్సిలర్లు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు శ్రీదేవి బుచ్చిరెడ్డి, ఆనంద్, అంజి, శేఖర్, రియాజ్, రఘు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
6
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 06 జూలై 2024 | www.navatelangana.com

ఆర్థికంగా అందరూ ఎదగాలి

లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు



నవ తెలంగాణ - సిద్దిపేట రూరల్

బ్యాంకుల నుంచి వచ్చే రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు అన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు బ్యాంకుల ద్వారా ఎలాంటి రుణాలు పొందవచ్చు, ఎలా పొందవచ్చు, వ్యాపారాలకు ఏ విధంగా లోన్స్ సౌకర్యం తీసుకోవచ్చు, ఖాతాదారులకు ఇన్సూరెన్స్ సౌకర్యాల అంశాలపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

యూట్యూబర్ రాజు కుటుంబానికి ఆర్థిక సాయం

యూత్ నాయకులు పోల నవీన్



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండల కేంద్రంలోని టీ99 యూట్యూబ్ ఛానల్ లో పనిచేస్తున్న బర్ల రాజు గురువారం ఏడుపాయల వనదుర్గ మాత ఘణపురం ఆయకట్టులో పడి అకాల మరణం చెందారు. రాజు కుటుంబానికి కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్ మనో ధైర్యాన్ని కల్పించి, కుటుంబ సభ్యులకు శుక్రవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పోల నవీన్ మాట్లాడుతూ ఇకపై వారి కుటుంబ సభ్యులకు ఏ అవసరం ఉన్న ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధర్య పడకుండా తన దృష్టికి తీసుకువస్తే తోచిన సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

పోగొట్టుకున్న 66 ఫోన్ల రికవరీ

బాధితులకు అందజేసిన సీపీ. డాక్టర్ బి.అనురాధ



నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పోలీస్ కమీషనరేట్ పరిధిలో గత కొన్ని రోజుల నుంచి పడిపోయిన, దొంగలించబడిన 66 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేసినట్లు సీపీ. డాక్టర్ బి.అనురాధ తెలిపారు. శుక్రవారం సీపీ ఆఫీస్‌లో ఆమె బాధితులకు ఫోన్లను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగిలించినా వెంటనే, సీఈఐఆర్ వెబ్ సైట్ లో డాటా నమోదు చేయాలని, అప్పుడే ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. 2023 ఏప్రిల్ 20వ తేదీ నుంచి 920 సెల్ ఫోన్ల ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, రమేష్, మల్లేశం, స్వామి పాల్గొన్నారు.

నిరుద్యోగుల హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



నవ తెలంగాణ- రాయపోల్

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అశోక్ నగర్ కోచింగ్ సెంటర్ల వద్దకు వెళ్లి మేము అధికారంలోకి రాగానే ఉద్యోగాలు భర్తీ చేస్తాం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా మెదక్ జిల్లా ఇన్చార్జి మంకిడి స్వామి అన్నారు. శుక్రవారం నిరుద్యోగులకు మద్దతుగా నిలవాలని బీజేపీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి పిలుపునివ్వగా పోలీసులు బీజేపీ నాయకులను ముందస్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చినా హామీలు నేరవేర్చకుండా మొండి వైఖరిని నిరసిస్తూ తెలంగాణ బీజేపీ పిలుపు మేరకు కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడానికి వెళ్లే క్రమంలో బేగంపేట పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 1 ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలన్నారు. ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీలు, పదవి విరమణలతో అనేక ఖాళీలు ఏర్పడ్డాయని విద్యార్థులకు న్యాయం చేయడానికి ప్రస్తుత డీఎస్సీ పరీక్షలను వాయిదా వేసి 25 వేల ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలన్నారు. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించాలి. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో 46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు న్యాయం చేసే వరకు భారతీయ జనతా పార్టీ నిరుద్యోగుల కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి రవీందర్ గౌడ్, నాయకులు రామాంజనేయులు, వెంకటేష్ గౌడ్, కుమార్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల ఉద్యోగాల హామీ తుంగలో తొక్కిన కాంగ్రెస్

బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండు శ్రీనివాస్



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అసెంబ్లీలోనే గడీలు కూల్చేస్తున్నాము కంచెలు తీసేస్తున్నాం అని చెప్పి, ధర్నా చౌక్ వద్ద నిరుద్యోగ సంఘాలు ధర్నాలు చేసుకోవచ్చు, రాస్తారోకలు చేసుకోవచ్చు అని చెప్పడం జరిగిందని, కానీ నేడు మళ్లీ పోలీస్ స్టేషన్లో విద్యార్థి నాయకులను బంధించడం హేయమైనా చర్య అని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండు శ్రీనివాస్‌లు అన్నారు. బీఆర్ఎస్వీ నాయకులు అరెస్ట్ అయిన నాయకులను పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో నిరసన తెలుపనివ్వకుండా ప్రభుత్వ ముందస్తుగా అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో లోపాయకారి ఒప్పందాల వలన నిరుద్యోగులు రోడ్డు పైన పడవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

నవ తెలంగాణ-మద్దూరు

విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని బీజేవైఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్ కుమార్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేశాడని వారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరుద్యోగ సంఘాల పిలుపు మేరకు కలెక్టరేట్ల ముట్టడిలో భాగంగా విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని వారన్నారు . అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మద్దూరు మండల అధ్యక్షుడు రవీందర్ గౌడ్, సోషల్ మీడియా దూల్మిట్ట మండల అధ్యక్షుడు సాయి, టౌన్ నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం నిరుద్యోగులను అమలు చేయని హామీల ఇచ్చి మోసం చేసిందని..హామీలను అమలు చేయాలని నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంఛార్జీ ఎల శేఖర్ బాబు శుక్రవారం అసహనం వ్యక్తం చేశారు. వివిధ శాఖల్లో అసంపూర్తిగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా ఇంఛార్జి ఉద్యోగులతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్వీ అధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని శేఖర్ బాబు హెచ్చరించారు.

చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

-ఎంపీడీవో రాఘవేంద్ర రెడ్డి



నవతెలంగాణ- సిద్దిపటరూరల్

చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చెట్లును నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలను నాటి సంరక్షించుకోవడమే మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిప్రసాద్ వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శిలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం



నవతెలంగాణ-బెజ్జంకి

నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరీ చేయాలని రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు శుక్రవారం మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



నవ తెలంగాణ- రాయపోల్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు వాతావరణ సమస్యలు సమతుల్యత ఉండడానికి చెట్లు ఎంతో దోహదం చేస్తాయని దౌల్తాబాద్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో డబ్బులు ఖర్చు పెడుతూ మొక్కలు నాటడం జరుగుతుందని, ప్రజలందరూ సహకరించి గ్రామాలలో ఖాళీ ప్రదేశాలు, వ్యవసాయ పొలాల వద్ద విరివిగా మొక్కలు నాటి పెంచాలన్నారు. మొక్కల వలన జీవరాశికి ప్రాణాధారమైన ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందన్నారు. సమృద్ధిగా వర్షాలు కురవడానికి చెట్లు అధికంగా ఉండాలన్నారు. అభివృద్ధి ఆధునికరంలో భాగంగా చెట్లను నరికి వేయడం అధికమవుతుందని, వాతావరణంలో సమతులతో దెబ్బతింటుందన్నారు. కాబట్టి అధికంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించి రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు, ఏపీవో రాజు, ఎంపిఓ సయ్యద్ గఫూర్ ఖాద్రి, ఇంచార్జ్ ఏపీఎం బాలరాజ్, పంచాయతీ కార్యదర్శి సతీష్, సిఏలు రజిత, యాదగిరి, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ప్రతిభ, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్, కారోబార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుంది

ఇద్దరు విద్యార్థుల నుండి 112 మంది విద్యార్థుల వరకు
విద్యార్థుల తల్లిదండ్రుల కృషి మరువలేనిది



నవ తెలంగాణ మిరుదొడ్డి

అదో చిన్న పల్లెటూరు. 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాలకు పంపించాలంటే అక్కడి గ్రామస్తులు సుముఖంగా లేరు. అక్కడికి నూతనంగా పోస్టింగ్ తీసుకొని వచ్చిన టీచర్ కు ఇద్దరే పిల్లలు ఉండడంతో టీచర్ ఒకింత నిరాశకు గురయ్యారు. ఆయన మొక్కవోని నమ్మకంతో పాఠశాల ఏకోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి నడుం బిగించింది. చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేసింది. అయినా ఎవరు పట్టించుకోలేరు. వచ్చిన ఇద్దరు చిన్నారులకు తోడు మరో ముగ్గురు చిన్నారులు పాఠశాలకు రావడంతో, వారికి మెరుగైన విద్యా బోధన చేసి ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల కన్నా మెరుగైన ప్రతిభ కనబరచడంతో, అక్కడి విద్యార్థులే కాకుండా చుట్టుపక్క గ్రామాల విద్యార్థులు ఆరేపల్లి పాఠశాలకు వలస బాట పట్టారు. ప్రస్తుతం 112 మంది విద్యార్థులు ఆ పాఠశాలలో ఉండడం విశేషం. ఇలా ఎంతో కష్టపడి సిద్దిపేట జిల్లాలోనే మిరుదొడ్డి మండలం ఆరేపల్లి ప్రభుత్వ పాఠశాల ఒక బ్రాండ్ గా తయారు చేసింది. అయితే ఉపాధ్యాయ బదిలీలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి సిద్దిపేటకు బదిలీ కావడంతో గ్రామస్తులంతా వచ్చి ఆమెకు ఘన వీడ్కోలు పలికారు. బాధతో టీచరమ్మకు ఆ గ్రామస్తులంతా వీడ్కోలు పలికారు.

శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిగాన్ దివాస్‌లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

నవ తెలంగాణ- రాయపోల్ : భారతీయ జనతా రాష్ట్ర పార్టీ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వారాంతర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు సర్వుగారి భూపాల్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందు ప్రియాల్, దీపాయంపల్లి, గొడుగుపల్లి, చెట్ల నర్సంపల్లి, మాచిన్ పల్లి, కోనాయిపల్లి, గోవిందా పూర్, గువ్వలేగి, ఉప్పరపల్లి,శేర్ పల్లి బందారం, దౌల్తాబాద్ లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ వ్యవస్థాపకులు డా. శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పక్షోత్సవంలో భాగంగా మొక్కలు నాటి వాతావరణం సమతుల్యతకు, స్వచ్ఛమైన గాలి కోసం కృషీ చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కురుమ గణేష్, బీజేవైఎం అధ్యక్షులు రాజు గౌడ్, ఓబిసి మండల అధ్యక్షులు తుమ్మల గణేష్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు చిక్కుడు స్వామి, రుక్మేందర్, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, లక్ష్మణ్, స్వామి గౌడ్, నరేష్, రవి, చంద్రం, సతీష్, పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన వరదాచార్యులు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆషాడ మాసం మొదటి అమావాస్య సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని నల్ల పోచమ్మ ఆలయంలో మొదటి పూజ నిర్వహించిన వైకుంఠపురం ప్రధాన అర్చకులు వరదచార్యులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలన్నారు. వర్షాలు పుష్కలంగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అక్షయ్ కుమార్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్లాపూర్‌లో షూటింగ్ సందడి



నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలో బోనాల పాట వీడియో చిత్రీకరణ శుక్రవారం జరిగింది. డైరెక్టర్ మదన్ రూపొందిస్తున్న ఈ పాట ఆషాడ మాసం సందర్భంగా రానుంది. ఈ సందర్భంగా మదన్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి కి ప్రతీకగా జరుపుకునే బోనాల పండుగ ప్రాధాన్యత ను చూపెట్టేందుకు ఈ పాటను రూపొందిస్తున్నామని ,అందరూ ఆదరించాలని కోరారు. ఈ షఉటింగ్ లో బలగం సినిమా రమేష్ రేఖ ,సింగర్ శ్రీ విద్య, అజయ్ గౌడ్ ,నీరుడి మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

వన మహోత్సవం ముఖ్య లక్ష్యం పచ్చదనం

- ఎంపీడీఓ విజయలక్ష్మీ



నవతెలంగాణ-వర్గల్

మొక్కల నాటడంతో సకాలంలో వర్షాలు పడుతాయని మండల ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు. వర్గల్ మండలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, గ్రామ కార్యదర్శులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని వాటి ద్వారా ప్రాణకోటికి ఆక్సిజన్ అందుతుందని, ఎండ వేడి తగ్గుతుందని, మొక్కల నాటడంతో సకాలంలో వర్షాలు పడతాయని, ప్రస్తుత వాతావరణ మార్పుకి మొక్కలు పెంచడం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో, స్కూల్ టీచర్లు సమైక్య వీఓలు, ఏఎన్ఎం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అరెస్టులతో భయపెట్టాలని చూడడం సిగ్గుచేటు



నవ తెలంగాణ- మిరుదొడ్డి

విద్యార్థి సంఘాలు టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడిస్తారానే ఉద్దేశంతో అక్బర్‌పేట,భూంపల్లి పోలీసులు బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఇండ్లలోకి వచ్చి అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నాయకుడు సురేష్ మాట్లాడుతూ, అక్రమంగా అరెస్టులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టాలని చూస్తుందన్నారు. పోలీస్ స్టేషన్లో నిర్బంధించి బెదిరించాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికలు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయితం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

అర్థరాత్రి అరెస్టులు దేనికి సంకేతం



నవ తెలంగాణ - సిద్దిపేట

అర్థరాత్రి అక్రమ అరెస్టులు దేనికి సంకేతం, ఇదేనా ప్రజా పాలన అని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తనకు ఆరోగ్య సమస్య ఉందని ఎంత చెప్పిన వినకుండా బలవంతంగా సిద్దిపేట 3 టౌన్ కి పోలీసులు తీసుకువచ్చారని తెలిపారు. డీఎస్సీ పోస్టులు పెంచుమంటే ఇంత నియంతృత్వమా అని ప్రశ్నించారు.

వాన దేవా కరుణించవా

-ఎర్రవల్లిలో బొడ్రాయికి జలాభిషేకం



నవతెలంగాణ-మర్కుక్

వానా దేవా కరుణించవా అంటూ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామ మహిళలు శుక్రవారం జల కడువుల పెట్టి బతుకమ్మ ఆడి, వరుణ దేవున్ని వేడుకున్నారు.అనంతరం బొడ్రాయి వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం నిర్వహించారు

విద్యార్థులకు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట

త్రిబుల్ ఐటీలో ఎంపికైన విద్యార్థులను సన్మానించినట్లు బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు శ్యామ్ యాదవ్, నాయకులు ఇరుగంటి రమేష్, రాగరం రాములు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్ ఉన్నత పాఠశాల నుంచి బాసరా త్రిబుల్ ఐటీకీ ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు కృషితో సిద్దిపేట నియోజకవర్గంలో 169 మంది విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెర్క మదు, మెరుగు మాధవ్, మైలారం వంశీ, బింగి విజయ్, సాయి చరణగౌడ్, కొండ ఆదర్శ్, నాగరాజ్, సోహెల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

-బీజేవైఎం నాయకులు



నవ తెలంగాణ -గజ్వేల్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గజ్వేల్‌లో నిరసన తెలిపారు. శుక్రవారం బీజేవైఎం నాయకులు అరెస్టు చేసి గజ్వేల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు ప్రజలను మోసం చేసే మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం వెతుకుతున్నారని అవకాశాలు దొరకడం లేదని పేర్కొన్నారు. యువతను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు దోవ పట్టిస్తుందని విమర్శించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీజేపీ నాయకులు బండారు మహేష్, పంజాల అశోక్, ఉపాధ్యక్షులు బారు అరవిందు, వెంకట్ గౌడ్, భీమ్ కుమార్, బీజేవైఎం నాయకులు మందా రాకేష్, నవీన్, విష్ణు ప్రసాద్, చందు, సతీష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి,యువజన సంఘాల నాయకుల బైండోవర్



నవతెలంగాణ-బెజ్జంకి

టీజీపీఎస్సీ కార్యాలయ ముట్టడికి తరలివెళ్లకుండా మండలంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ, ఏబీవీపీ విద్యార్థి, ఏఐవైఎఫ్ యువజన, డీహెచ్ పీఎస్ ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ యందు బైండోవర్ చేసినట్టు ఎస్ఐ క్రిష్ణారెడ్డి శుక్రవారం తెలిపారు.అనంతరం నాయకుల స్వంత పూచికత్తుపై విడుదల చేసినట్టు ఎస్ఐ తెలిపారు

బీజేవైఎం నేతలు అరెస్ట్



నవతెలంగాణ- దుబ్బాక

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడి నేపథ్యంలో బీజేవైఎం నేతల్ని శుక్రవారం దుబ్బాక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ చెట్ల హరీష్, బద్దిపడగ గణేష్ రెడ్డి,ఏబీవీపీ సెక్రెటరీ పెంటం అజయ్ కుమార్, కన్వీనర్ జగ్గారి వివేక్,బీజేవైఎం రాష్ట్ర స్పోక్స్ పర్సన్ దూలం వెంకట్ గౌడ్ ఉన్నారు.

మొక్కల సంరక్షణతో పర్యావరణం

నవ తెలంగాణ - కొండపాక

మొక్కలను నాటి సంరక్షిస్తే ఆరోగ్యంగా ఉంటామని అడిషనల్ డిఆర్డిఓ బాలకృష్ణ అన్నారు. కొండపాక మండలం దుద్దెడలో శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేందర్, అమీనా ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఆర్పీ రమేష్, ఈజీఎస్ఈసీ దివ్య, మాజీ సర్పంచ్ మహాదేవ్, మాజీ ఎంపీటీసీ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి తదితరులున్నారు.

నేడు రెబీస్ వ్యాధి నివారణ టీకాలు

పశువైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రపంచ జూనోసిస్(పశువుల నుంచి మానవాళికి సంక్రమించే వ్యాధుల నివారణ) దినోత్సవం సందర్భంగా నేడు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు రెబీస్ వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయనున్నట్టు శుక్రవారం మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని యాజానులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి తెలిపారు.